
ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 34.5
కనిష్ఠం 23.0

ANDHRAJYOTHY

నల్లగొండ

5 శుక్రవారం 11 జూలై 2025



ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	541.20 (190.8366)	1,16,833	8,906
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	641.63 (3.60)	68.78	68.78
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	153.148	9,000	4,000

చికెన్ ధరలు | లైవ్ : రూ.125 | డ్రెస్ : రూ.190 | స్కిన్‌లెస్ : రూ.210


జనం.. జనం

» క్రమంగా పెరుగుతున్న అక్షరాస్యతాశాతం
» తగ్గుతున్న లింగభేదం » కనుమరుగవుతున్న ఉమ్మడి కుటుంబాలు

● నేడు ప్రపంచ జనాభా దినం

నల్లగొండ, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో గడిచిన రెండు దశాబ్దాల నుంచి జనాభా క్రమంగా పెరుగుతోంది. జనాభా నియంత్రణపై ప్రభుత్వం దృష్టి పెట్టడంతో పాటు ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుంటుంది. ఈ క్రమంలో అక్షరాస్యత పెరగడంతో చిన్న కుటుంబాలు చింతలేని కుటుంబాలనే భావన వ్యాప్తి అంతటా వ్యాప్తి చెందింది. దీంతో జనాభా వృద్ధిరేటు తగ్గింది. పదేళ్లకు ఒకసారి నిర్వహించే జనగణన ప్రకారం ఉమ్మడి జిల్లాలో అక్షర్యాసత పెరగడంతోపాటు లింగ నిష్పత్తి మధ్య భేదం తగ్గడం శుభపరిణామం.

జనాభా పెరుగుదలలో 1991 నుంచి 2001 మధ్య గణనీయ మార్పులు చోటుచేసుకున్నాయి. 1991లో 25శాతం జనాభా పెరుగుదల ఉండగా, 2001 నాటికి 13.88శాతానికి తగ్గింది. వృద్ధిరేటు సగానికి పడిపోయింది. ఇదే క్రమంలో అక్షరాస్యత 38శాతం నుంచి 57.15శాతానికి పెరిగింది. ఈ 13 ఏళ్ల కాలంలో మహిళల అక్షరాస్యతా శాతంలో కూడా పెరుగుదల కనిపించింది. మహిళల అక్షరాస్యత 24.92శాతం నుంచి 44.68శాతానికి చేరింది. 1991లో ప్రతీ 1,000మంది పురుషులకు 962మంది మహిళలు ఉండగా, 2001 నాటికి 966 మంది ఉన్నారు. 2001 నుంచి 2011 మధ్య కాలంలో జనాభా పెరుగుదల, అక్షరాస్యత, లింగ వ్యత్యాసంలో మార్పులు భారీగా లేకున్నా క్రమంగా తేడాలు కనిపించాయి. దేశంలో చివరిసారిగా 2011లో జనగణన జరిగింది. తిరిగి 2027లో జనగణనను కేంద్ర ప్రభుత్వం చేపట్టనుంది. కొవిడ్-19 మహమ్మారి కారణంగా 2021 జరగాల్సిన జనగణన వాయిదా పడింది. రానున్న జనగణనలో కూలాల వారీగా వివరాలు సేకరించనున్నారు. ఇది స్వతంత్ర భారతంలో మొదటిసారి.



ఉమ్మడి జిల్లాలో జనాభా ఇలా..

జిల్లా	జనాభా	పురుషులు	మహిళలు
2001	28,52,092	14,53,905	13,98,187
2011	32,47,982	16,51,990	15,95,992

● చిన్న కుటుంబం చింతలేని కుటుంబం



జనాభా పెరుగుదలతో అనేక సమస్యలు వస్తాయి. దేశంలో కి.మీకు 1,350మంది జనాభా ఉండగా, పట్టణాల్లో 2,500 నుంచి 4వేల వరకు ఉంది. వన్ ఆర్ వన్ అనే నినాదం పాటిస్తేనే ఫలితం ఉంటుంది. పదేళ్ల కాలంలో సగటు జీవన ప్రమాణం 50 నుంచి 65ఏళ్లకు పెరిగింది. జనాభా పెరుగుదల సహజ వనరులు, పర్యావరణానికి విఘాతం. జనాభా పెరుగుదలను నియంత్రిస్తే పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

- పుట్ట శ్రీనివాస్, డీఎంహెచ్‌వో

● జనాభా పెరుగుదలతో విపరీతమైన నష్టాలు



జనాభా పెరుగుదలతో ప్రయోజనాల కంటే నష్టాలే అధికం. ప్రకృతి వనరులు సమానంగా అందకుండా పోతాయి. పర్యావరణం దెబ్బతింటుంది. విపరీతమైన కాలుష్యం పెరుగుతుంది. తక్కువ విస్తీర్ణం కలిగిన దేశాల్లో ఎక్కువ జనసాంద్రతతో నష్టాలు ఎక్కువ. వనరులు తక్కువగా ఉండి జనాభా పెరుగుతున్న మన దేశంలో జనాభా నియంత్రణ చేయాల్సిన అవసరం ఉంది.

- డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, ప్రభుత్వ అధ్యాపకులు, రామన్నపేట

● పర్యావరణానికి విఘాతం కలుగుతుంది



అధిక జనాభా ప్రపంచం ఎదుర్కొంటున్న ఒక జటిల సమస్య. జనాభాతో సహజ వనరులు క్షీణిస్తున్నాయి. 1987 నాటికి ప్రపంచ జనాభా 500కోట్లు ఉండగా, అది 823కోట్లకు చేరింది. అధిక జనాభాతో ఏర్పడే సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. గర్భధారణ, ప్రసవ సమయంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, లింగ సమానత్వం, తల్లి ఆరోగ్యంపై పలు కార్యక్రమాలు రూపొందించాలి.

- అక్కినపల్లి మీనయ్య, ఆర్థిక నిపుణులు, నల్లగొండ

● భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి



నల్లగొండ సాయిబాబా ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు 8

ప్రాజెక్టు నిండా నీళ్లు..

ఆయకట్టులో కన్నీళ్లు



నీటితో నిండుగా ఉన్న మూసీ జలాశయం

» నిండిన మూసీ ప్రాజెక్టు
» సాగునీటి విడుదలపై లేని స్పష్టత
» ఆయకట్టు రైతుల ఆందోళన

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండో పెద్ద సాగునీటి వనరుగా ఉన్న మూసీ జలాశయం వరద నీటితో నిండుగా ఉన్నా ఆయకట్టుకు సాగునీటి విడుదలపై నెలకొన్న సందిగ్ధం వీడడం లేదు. ప్రాజెక్టు నిండుకుండలా మారడంతో నీటి విడుదల ఉంటుందనే ఆశతో ఆయకట్టు రైతులు ఇప్పటికే వరి నారుపోశారు. సాగునీటి విడుదల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే వానాకాలం సీజన్ ప్రారంభమైనా నీటి విడుదల లేకపోవడంతో ఆయకట్టు గ్రామాల్లోని సాగు భూములు బీళ్లుగా దర్శనమిస్తున్నాయి.

● ఆంధ్రజ్యోతి, కేతేపల్లి

వానాకాలం సీజన్ ప్రారంభమవడంతో 15 రోజుల క్రితమే మూసీ ఆయకట్టుతోపాటు, ఆయకట్టేతర ప్రాంతాల్లో బావులు, బోర్ల కింద రైతులు వరి నార్ల పెంపకం చేపట్టారు. ఆయకట్టులో బావులు, బోర్లు లేని, కాల్వ నీటిపైనే ఆధారపడిన రైతులు మాత్రం మూసీ నీటి విడుదల కోసం ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే నాలుగేళ్లుగా మూసీ ఆయకట్టులో రెండు పంటలకు సాగుకు నీటి విడుదల చేస్తున్నారు. ఇది మూసీ కుడి, ఎడమ కాల్వల ఆధునికీరణ పనులకు అడ్డంకిగా మారింది. ఏటా కేవలం వేసవిలో నెలన్నర రోజుల పాటు మాత్రమే పనుల నిర్వహణకు వీలుంటుంది. దీంతో ఆరేళ్లుగా కాల్వ ఆధునికీరణ పనులు కొనసాగుతునే ఉన్నాయి.

వానాకాలానికి ముందే నిండుకుండలా

మూసీ జలాశం పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 645అడుగులు (4.46టీఎంసీలు) కాగా, మూడేళ్లుగా వేసవి ముగిసే నాటికే ప్రాజెక్టు జలకళను సంతరించుకుంటోంది. ఈ ఏడాది యాసంగి సీజన్‌లో పంటల సాగుకు ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వలకు ఏప్రిల్ మొదటి వారం వరకూ నీటి విడుదల కొనసాగింది. నీటి విడుదల ముగిసే నాటికి ప్రాజెక్టు నీటిమట్టం 625.30అడుగులకు పడిపోయింది. ఆ తర్వాత వేసవిలో కురిసిన అకాల వర్షాలు, హైదరాబాద్ నగరం నుంచి వృథా జలాలు నిరంతరాయంగా ప్రాజెక్టుకు చేరడంతో 625.30అడుగుల నుంచి నీటిమట్టం ఒక్కో అడుగు పెరుగుతూ వచ్చింది. దీంతో వేసవి చివరి నాటికే ప్రాజెక్టు జలకళను సంతరించుకుంది. మే నెల చివర్లో, జూన్ ఆరంభంలో ఎగువ ప్రాంతాల్లో విస్తారంగా కురిసిన వర్షాలకు వచ్చిన వరద నీటి రాకతో ప్రస్తుతం ప్రాజెక్టు నీటిమట్టం మిగతా 8వ పేజీలో...

● మూసీ నీటిని విడుదల చేయాలి



మూసీ ప్రాజెక్టు ద్వారా గత నాలుగేళ్ళుగా రెండు పంటలకు సాగు నీరు అందుతుంది. ప్రస్తుతం ప్రాజెక్టులోకి సమృద్ధిగా నీరు చేరినందున ఆయకట్టులో వానాకాలం పంటల సాగసాగుకు నీటిని విడుదల చేయాలి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని పంటల సాగుకు విడుదల చేయడం వల్ల సకాలంలో పంటకాలం పూర్తై యాసంగి సీజన్ సైతం ముందస్తుగా ముగుస్తుంది. ఎగువన భారీ వర్షాలు, వరదలు వచ్చే వరకు కాల్వలకు నీటిని విడుదల చేయకుండా ప్రాజెక్టులో నిల్వ చేసి వరదలు రాగానే గేట్లు ఎత్తి వృధాగా కిందికి వదలడం సరైందికాదు.

కోట వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్, చీకటిగూడెం

టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి



మిర్యాలగూడలో సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిర్యాలగూడ, జూలై 10 (ఆంధ్రజ్యోతి): గాంధీ జయంతి నాటికి టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో నిర్వహించిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు గ్రామాల్లో ప్రజలకు టీబీపై అవగాహన కల్పించాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండే వారిని గుర్తించి పరీక్ష చేయించాలన్నారు. మిర్యాలగూడ ప్రాంతంలో రైస్ మిల్లులు ఎక్కువగా ఉన్నందున ఇక్కడ పనిచేసే డ్రైవర్లు, హమాలీలు, గుమస్తాలందరికీ పరీక్షలు నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించాలని సబ్‌కలెక్టర్‌ను ఆదేశించారు. ఆ తరువాత వివరాలను డేటా ఎంట్రీ చేయాలన్నారు. నల్లగొండ, మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సుమారు రూ.20లక్షల విలువ చేసే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఎక్స్‌రే యంత్రాన్ని వైద్యఆరోగ్యశాఖకు ఇస్తున్నందున ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులను అభినందించారు. జిల్లా టీబీ నియంత్రణ వైద్యాధికారి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ, 2024లో జిల్లాలో 2,426 టీబీ కేసులను గుర్తించగా, అందులో 66 మంది మృతిచెందారన్నారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 1,296 మందిని గుర్తించగా 10మంది మృతిచెందారన్నారు. క్షయ వ్యాధి నివారణకు సర్వే చేసి, గుర్తించిన రోగులకు వైద్యపరీక్షలతో పాటు క్రమం తప్పకుండా చికిత్స అందిస్తున్నామన్నారు. 2023లో 36పంచాయతీలు, 2024లో 96 పంచాయతీల్లో టీబీ కేసులు నమోదు కాలేదన్నారు. 2025లో అన్ని గ్రామాలను టీబీ ముక్త్‌గా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, పౌరసరఫరాలశాఖ మేనేజర్ హరీష్, డీఎస్‌వో వెంకటేశ్వర్లు, డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్, డీసీహెచ్ఎస్ మాతృనాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో వేణుగోపాల్‌రెడ్డి, రవి, రైస్‌మిల్లర్స్ సంఘం నాయకులు కర్నాటి రమేష్, గౌరు శ్రీనివాస్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌వోల పాత్ర కీలకం

(ఆంధ్రజ్యోతి, వేములపల్లి): ఓటరు జాబితా తయారీలో బీఎల్‌వోల పాత్ర కీలకమని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం వేములపల్లి మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో వేములపల్లి, మాడ్గులపల్లి మండలాలకు చెందిన బీఎల్‌వోలకు, బూత్‌లెవల్ సూపర్‌వైజర్లకు నిర్వహించిన శిక్షణలో ఆమె మాట్లాడారు. ఆమె వెంట తహసీల్దార్ హేమలత, డీటీ ప్రవీణ్, గుడిపాటి కోటయ్య, అంబటి శ్రీను, డీటీ కోటేశ్వరి, ఆర్ఐ మహేందర్‌రెడ్డి, ఉన్నారు.

● ధర్మ చక్ర ప్రవర్తన దినోత్సవం



7

ధర్మచక్ర ప్రవర్తన దినోత్సవం సందర్భంగా బుద్ధవనంలో బుద్ధుడి పాదాల వద్ద అంజలిఘటిస్తున్న మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, మల్లేపల్లి లక్ష్మయ్య, బాలీవుడ్ నటుడు గగన్‌మాలిక్

బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలి



నల్లగొండలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీసీ మాజీ ప్రజాప్రతినిధులు

బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం

నల్లగొండ టౌన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. జూలై 15న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్‌వద్ద నిర్వహించనున్న బీసీల మహా ధర్నా పోస్టరును గురువారం పట్టణంలోని క్లాక్ టవర్ చౌరస్తాలో బీసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు గడిల కుమార్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం జేఏసీ అధ్యక్షుడు సురివి యాదయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రనీల్ చందర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం చట్టబద్ధ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బీసీ గణన నిర్వహించాలని, బీసీ మహిళలకు సైతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల్లో బీసీలకు అవకాశం ఇవ్వాలన్నారు. ఈ డిమాండ్ల సాధనకు ఈ నెల 15న ఇందిరా పార్కు వద్ద మహా ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో బీసీ మాజీ ప్రజాప్రతినిధులు కారింగు జానయ్య గౌడ్, జంగయ్య యాదవ్, దండంపల్లి సత్తయ్య, కన్నెబోయిన సతీష్ యాదవ్, కృష్ణ, సుప్ప ప్రకాష్, వల్లూరి వీరేష్, నవీన్ సాగర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతుల్లో తీవ్ర అన్యాయం

తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పదోన్నతుల్లో బీసీ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడెపాక కుమారస్వామి అన్నారు. గురువారం స్థానిక విద్యుత్‌శాఖ అతిథి గృహంలో నిర్వహించిన రాష్ట్ర విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత జూన్ 1 నుంచి విద్యుత్ ఉద్యోగులకు ఇచ్చిన పదోన్నతులను సమీక్షించాలన్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులు, 2019లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయలేన్నారు. 2009 తర్వాత నేరుగా ఎంపికైన అభ్యర్థుల సీనియారిటీని మెరిట్ ప్రాతిపదికన లెక్కించి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అడహక్ పదోన్నతులు నిబంధనలకు విరుద్ధమన్నారు. అనంతరం సంఘం ఉమ్మడి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా ఐతరాజు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా దేవులపల్లి రవికుమార్‌ను ఎన్నుకున్నారు. సమావేశంలో నాయకులు ముత్యం వెంకన్నగౌడ్, బ్రహ్మానందర్‌రావు, అశోక్‌కుమార్, మారం శ్రీనివాస్, పి.యాదగిరి, పి.శ్రీనివాస్, సిహెచ్.చంద్రుడు, గిరి, గోపికృష్ణ, సత్యనారాయణ, ఈశ్వర్, రామచందర్, పాల్గొన్నారు.

రైతులకు సౌర విద్యుత్ వరం

రెడ్కో మేనేజర్ పాండురంగారావు

నల్లగొండ టౌన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): రైతులకు సౌర విద్యుత్ వరం లాంటిదని పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (రెడ్కో) జిల్లా మేనేజర్ ముత్రు పాండురంగారావు అన్నారు. రైతులు, రైతు సంఘాలు, స్వయం సహాయక సంఘాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గురువారం రెడ్కో సంస్థ, నేచురల్ పవర్ ఏషియా సంస్థ సంయుక్తంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రధాన మంత్రి కిసాన్ ఉర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్ (పీఎం కుసుమ్) కింద రాష్ట్రంలో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు రెడ్కో దరఖాస్తులను ఆహ్వానించిందన్నారు. అందులో భాగంగా ఎస్‌హెచ్‌జీలు, రైతులు వ్యక్తిగతంగా లేక ఇతరులతో కలిసి వారి భూముల్లో 0.5 మెగావాట్ల నుంచి 2 మెగావాట్ల సామర్థ్యం వరకు సోలార్ ప్లాంట్లను నెలకొల్పే అవకాశం కల్పించిందన్నారు. ఈ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్‌ను యూనిట్‌కు రూ.3.33 చొప్పున విద్యుత్ సంస్థలు కొనుగోలు చేస్తాయన్నారు. తద్వారా ఏటా సగటున 15లక్షల వరకు యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఇలాంటి పథకాలను వినియోగించుకునేందుకు రైతులు ముందుకు రావాలన్నారు. సదస్సులో టీజీఎస్పీడీసీఎల్ టెక్నికల్ డీఈ కృష్ణారావు, టెక్నికల్ ఏడీ నవీద్ అహ్మద్, నేచురల్ పవర్ ఏషియా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.శ్రీకేత్, వైస్ ప్రెసిడెంట్ సీహెచ్.శ్రీనివాస్, ఎస్‌బీఐ అధికారి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండకు 20న సీఎం రేవంత్‌రెడ్డి రాక



హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్, ఏఎస్పీ మౌనిక

ఏర్పాట్లును పరిశీలించిన ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, జూలై 10(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 20న దేవరకొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సమీపంలోని మైదానంలో సీఎం హెలీప్యాడ్, సభాస్థలాన్ని ఏఎస్పీ మౌనిక, ఆర్డీవో రమణారెడ్డి, అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి దేవరకొండ నియోజకవర్గ పర్యటన ఖరారైందని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. వారి వెంట సీఐ నర్సింహులు, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు హనుమంతు వెంకటేష్‌గౌడ్, పున్న వెంకటేష్, రాంసింగ్, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలతో మహిళలకు చేయూత

డీఆర్డీవో శేఖర్‌రెడ్డి

దామరచర్ల, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో మహిళలకు చేయూత కలుగుతుందని డీఆర్‌డీఏ పీడీ వై.శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా నిర్వహించిన కళాజాతను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ రుణం పొందిన సంఘాలకు వడ్డీ రాయితీ జమ చేస్తోందన్నారు. అదేవిధంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటులో రాయితీ, మహిళా సమైక్యలకు ఆర్టీసీ అద్దె బస్సులు, పెట్రోల్ బంక్‌లు, ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం, డ్వాక్రా బజార్లు మొదలైనవి ఏర్పాటుచేయిస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా కంటి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం గుంటి దిలీప్‌కుమార్, సీసీలు శంకర్, శ్రీనివాస్, మాధవి, అనూష, కవిత, వీవోఏలు సంజీవరెడ్డి, నాగలక్ష్మీ, సీతామహాలక్ష్మీ, నాగమణి, శ్రీదేవి, శాంతమ్మ, నాగలక్ష్మీ, కళాజాత సభ్యులు బచ్చలకూరి శ్రీను, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న డీఆర్డీవో శేఖర్‌రెడ్డి

సీఎం రాకతో తిరుమలగిరి ముస్తాబు

• రహదారులకు మరమ్మతులు, కార్యాలయాలకు సొబగులు



మండల పరిషత్ కార్యాలయానికి రంగులు



రోడ్డు వెంట నాటిన మొక్కలు

తిరుమలగిరి, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పట్టణానికి ఈ నెల 14న సీఎం రేవంత్‌రెడ్డి రానున్న నేపథ్యంలో పలు రహదారులు, కార్యాలయాల రూపురేఖలు మారుతున్నాయి. గౌరెల్లి-కొత్తగూడెం జాతీయరహదారి విస్తరణ పనులు వేగం పుంజుకున్నాయి. సుమారు మూడు నెలల కిందట నిలిచిన పనులను త్వరగా పూర్తి చేయించే పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు. సీఎం సభ జరిగే పరిసర ప్రాంతాల్లో మురుగు కాల్వలు నిర్మిస్తున్నారు. చెట్లు, పిచ్చిమొక్కలను తొలగిస్తున్నారు. వీధిలైట్లు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా సీఎం సభ, రోడ్డు పనుల తవ్వకాలతో మంచినీటి పైపులు ధ్వంసమై పట్టణంలోని 3, 4, 14, 15 వార్డులకు మంచినీటి సరఫరా ఏర్పడింది.

ముస్తాబవుతున్న కార్యాలయాలు

మునిసిపల్ కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు ముస్తాబవుతున్నాయి. కొన్నేళ్లుగా కార్యాలయాల బాగోగులు పట్టించుకోని అధికారులు సీఎం రాక సందర్భంగా తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలకు రంగులతో పాటు విద్యుత్ సంబంధిత పనులను చేపట్టారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్, వెలుగు కార్యాలయాలకు మాత్రం బయట మాత్రమే రంగులు వేశారు. ఏపుగా పెరిగిన మొక్కలను ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ఇరువైపులా నాటుతున్నారు.

'పచ్చని' ఆలోచనే గ్రీన్‌క్లబ్ ట్రస్ట్

సమాజానికి ఏదైనా చేయాలనే సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ముప్పారపు నరేందర్‌కుమార్ తలంపులో పుట్టిందే గ్రీన్‌క్లబ్ ట్రస్ట్. 'భూమాతను కాపాడుదాం, సర్వప్రాణులను రక్షిద్దాం' అనే నినాదంతో 2009లో ఈ ట్రస్ట్‌ను ఏర్పాటుచేశారు. నాటి నుంచి నేటి వరకు పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్‌నిర్మూలన, చెరువుల రక్షణ, నీటి కొరతపై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరుస్తూ తనకంటూ ఓ ప్రత్యేకత చాటుకున్నాడు. నాడు ఒక్కడితో ప్రారంభమైన గ్రీన్‌క్లబ్ ట్రస్టు నేడు 200 మందికి పైగా సభ్యులతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతోంది.

16 ఏళ్లుగా పర్యావరణ పరిరక్షణకు కృషి



మోతె మండలంలోని రావిపహాడ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చేతిసంచులు అందజేసిన గ్రీన్ క్లబ్ ట్రస్టు సభ్యులు(ఫైల్)

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేట(కలెక్టరేట్)

సూర్యాపేట గ్రీన్ క్లబ్ ట్రస్టు ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 16 ఏళ్లుగా ఈ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థల్లో మొక్కలు నాటుతున్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. హోలీ పండుగ రోజు రసాయనాలతో కూడిన రంగులను వాడవద్దని సహజమైన రంగులను వాడాలని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాకుండా ప్లాస్టిక్ కవర్లను వినియోగించకుండా చేతిసంచులు వాడాలని సూచిస్తున్నారు. ఆ క్రమంలో సంచులు పంపిణీ చేస్తున్నారు. వనజీవి రామయ్యను సూర్యాపేటకు ఆహ్వానించి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని ఏదైనా ఒక వార్డులో ప్రతి నెలా మూడో ఆదివారం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు, పోస్టర్ల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. వినాయక ఉత్సవాల సమయంలో బంకమట్టితో తయారుచేసిన విగ్రహాలను నెలకొల్పాలని ఉత్సవ కమిటీలకు అవగాహన కల్పించి ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టివిగ్రహాలను పంపిణీ చేస్తున్నారు. ఇప్పటివరకు జిల్లాలోని 100 పాఠశాలల్లో పర్యావరణ పరిరక్షణ, ఇతర సామాజిక అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సుమారు 70పాఠశాలల్లో వస్త్రంతో తయారుచేసిన సుమారు 15 వేల చేతి సంచులను పంపిణీ చేశారు. 300 పాఠశాలల్లో పర్యావరణ పరిరక్షణ, చెరువుల రక్షణ, ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నీటి కొరతను అధిగమించేందుకు ప్రతీ ఇంట్లో ఇంకుడుగుంత నిర్మించాలని దానితో కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పిస్తున్నారు.

అమలుకు నోచుకోని ప్లాస్టిక్ నిషేధంపై..

పల్లెల నుంచి పట్టణాల వరకు నిత్యం వాడుతున్న ప్లాస్టిక్ కవర్లు భూమికి పెనునష్టం కలిగిస్తున్నాయి. 1998లో అడవులు కేంద్ర మంత్రిత్వ శాఖ ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని నిషేధించింది. రంగురంగుల క్యారీ బ్యాగులు, 20మైక్రాన్ల కంటే తక్కువ మందం గల కవర్లను కూడా నిషేధించింది. కానీ నిషేధం జిల్లాలో పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదు. మునిసిపాలిటీలో అడపాదడపా దుకాణాలపై దాడులు చేసి ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న వ్యాపారులపై జరిమానాలు విధించి సరిపెడుతున్నారు. రంగుల ప్లాస్టిక్ కవర్లు తయారు చేసేటప్పుడు టైటానియం, డయాక్సైడ్, కాడ్మియం, లెడ్ ఉన్న వ్యర్థ ద్రవాలను వినియోగిస్తారు. ఈ రసాయనాలు అతి ప్రమాదకరమైనవి. ఇలాంటి వాటిపై గ్రీన్‌క్లబ్ ట్రస్టు ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరూ వారి పుట్టిన, పెళ్లి రోజులతో పాటు ముఖ్యమైన పండుగలను జరుపుకునే సందర్భాల్లో విధిగా మొక్కలు నాటాలని సూచిస్తున్నారు. సమాజంలో ప్రజలు నిత్యం ఉపయోగించే కొన్ని పదార్థాలతో గాలి, నీరు, పర్యావరణం కలుషితం అవుతున్నాయనే ఆలోచన చేయాలని ప్రజల్లో మార్పుకోసం ప్రయత్నం చేస్తున్నారు.

ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడాలి



సమాజంలో జీవించే ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడేందుకు కృషి చేయాలి. తమ వంతుగా మొక్కలు నాటి సంరక్షణ బాధ్యతను చేపట్టాలి. ధరిత్రిని కాపాడితే మనల్ని భూమి కాపాడుతుంది. ప్రజలు పుట్టిన రోజు, పెళ్లి రోజు, జాతీయ దినోత్సవాల సందర్భాల్లో మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా చేపట్టాలి. మార్కెట్లకు చేతిసంచినే తీసుకెళ్లాలి. ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించేందుకు ప్రతి ఒక్కరూ తనవంతుగా కృషి చేయాలి.

ముప్పారపు నరేందర్, గ్రీన్‌క్లబ్ ట్రస్టు అధ్యక్షుడు



సూర్యాపేటలో వనజీవి రామయ్యతో కలిసి మొక్కలు నాటుతున్న గ్రీన్‌క్లబ్ ట్రస్టు సభ్యులు(ఫైల్)

అమ్మనబోలులో శిలాఫలకం ధ్వంసం



ధ్వంసమైన శిలాఫలకం

నార్కట్‌పల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోలులో వైకుంఠధామం వద్ద ఉన్న శిలాఫలకాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసంచేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో అమ్మనబోలు నుంచి మోత్కూర్‌కు వెళ్లే దారిలో ఉపాధిహామీ పథకం కింద వైకుంఠధామాన్ని నిర్మించారు. ఈ వైకుంఠధామం ప్రారంభానికి సంబంధించి అప్పటి ప్రజాప్రతినిధుల పేర్లతో కూడిన శిలాఫలకాన్ని అక్కడే ఏర్పాటుచేశారు. కాగా గురువారం తెల్లవారుజామున అటువైపు వెళ్లే వ్యవసాయ రైతులు ధ్వంసమైన శిలాఫలకాన్ని చూసి పార్టీ బాధ్యులకు సమాచారమిచ్చారు. వైకుంఠధామం శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన ఘటనను బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము గిరి ఖండించారు. ఈ ఘటనపై బాధ్యులను వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని గిరి కోరారు.

విద్యుత్ మోటార్లలో వైరు చోరీ

ఆలేరు రూరల్, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలో విద్యుత్ మోటార్ల వైర్లు చోరీకి గురయ్యాయి. రైతులు నారి వీరస్వామి, అయిల కవితలకు చెందిన బావి వద్ద ఉన్న స్టార్టర్ల ఫ్యూజ్‌లను తొలగించి విద్యుత్ మోటార్ల వైర్లను దొంగిలించారు. తరచూ దొంగతనాలు జరుగుతున్నాయని పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి దొంగలను పట్టుకోవాలని రైతులు కోరారు.

పాలకుల వైఫల్యాలను యువత ప్రశ్నించాలి

సూర్యాపేటఅర్బన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): పాలకుల వైఫల్యాలను యువత ప్రశ్నించాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేఎస్.ప్రదీప్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లాకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. పేదలకు సన్నబియ్యం ఇవ్వాలని పీవైఎల్ చేపట్టిన ఉద్యమాలతో ప్రభుత్వం దిగివచ్చిందన్నారు. కార్యక్రమంలో కర్ణాకర్, పరశురాం, రమేష్, అర్జున్, సైదులు, రవి, మహేష్, శ్రవణ్, పవన్‌కుమార్, నాగులమీరా, వెంకన్న పాల్గొన్నారు.

వాల్టాకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నా చర్యలేవీ?

మోత్కూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): వాల్టా (వాటర్ ల్యాండ్, ట్రీస్ ఆక్ట్)కు విరుద్ధంగా, అనుమతి లేకుండా బోరు వేయటంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తండ్రీకుమారులు ఆత్మహత్యాయత్నం చేశారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఈ సంఘటన జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మోత్కూరు మండలం అనాజిపురం గ్రామానికి చెందిన రైతు కుమ్మరికుంట్ల శేఖర్‌రెడ్డి 30ఏళ్ల క్రితం బోరుబావి తవ్వుకుని భూమి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతని వ్యవసాయ బావి పక్కన ఉన్న బండ మల్లయ్య అనే మరో రైతు ఎలాంటి అనుమతి లేకుండా గత ఏప్రిల్ 22వ తేదీన శేఖర్‌రెడ్డి బోరుబావికి సమీపంలో బోరు వేశాడు. ఈ ఘటనపై శేఖర్‌రెడ్డి కుమారుడు అనేష్‌రెడ్డి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశాడు. వాల్టాకు విరుద్ధంగా బోరు వేసిన రైతు బండి మల్లయ్యపై చర్య తీసుకుంటామని రెవెన్యూ అధికారులు అతనికి నోటీస్ ఇచ్చారు. క్షేత్రం పై వెళ్లి పరిశీలించి, రెండు బోర్ల మధ్య కేవలం 127 అడుగుల దూరం మాత్రమే ఉందని నిర్ధారించారు. దీంతో మల్లయ్య బోరు సీజ్ చేస్తామంటూనే అధికారులు కాలయాపన చేస్తున్నారు. మల్లయ్య బోరు వేయడంతో తన బోరులో నీరు తగ్గిపోయి తన వ్యవసాయం కుంటుపడిందని రైతులు శేఖర్‌రెడ్డి, అతని కుమారుడు అనేష్‌రెడ్డి పలుమార్లు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా చర్యలు తీసుకోలేదు. ఇదే విషయమై గురువారం శేఖర్‌రెడ్డి, అనేష్‌రెడ్డి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి చట్ట ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తమకు వేరే పనులు ఉన్నాయంటూ, ఆ రైతు మాత్రం బతకవద్దా అంటూ అధికారులు దాటవేసే ప్రయత్నం చేశారు. దీంతో ఆ తండ్రీ కుమారులు తమకు చావే శరణ్యమంటూ వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను అనిష్‌రెడ్డి ఒంటిపై పోసుకోగా, శేఖర్‌రెడ్డి పురుగుల మందు తాగేందుకు ప్రయత్నించాడు. వెంటనే గమనించిన సిబ్బంది, అక్కడ ఉన్నవారు వారి నుంచి డబ్బాలు లాగేశారు. అప్పుడే అక్కడకు వెళ్లిన టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ తదితరులు చట్ట విరద్ధంగా వేసిన బోరుపై రైతు ఫిర్యాదు చేసినా ఎందుకు చర్య తీసుకోవడం లేదని తహసీల్దార్‌ను నిలదీశారు. దీంతో సుమారు అరగంట పాటు రెవెన్యూ అధికారులు తర్జనభర్జన పడి చివరకు పక్క రైతు మల్లయ్య వాల్టా చట్టానికి విరుద్ధంగా వేసిన బోరును సీజ్ చేస్తామని బాధిత రైతులకు హామీ ఇచ్చారు. చట్టవిరుద్ధంగా వేసిన బోరు సీజ్ చేయాలని సంబంధిత సిబ్బందికి తహసీల్దార్ పి.జ్యోతి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. బోరు సీజ్ చేయడానికి పోలీసు సిబ్బందిని పంపాలని ఎస్‌ఐకి, చట్ట విరుద్ధంగా వేసిన బోరుకు విద్యుత్ సరఫరా నిలిపి వేయాలని విద్యుత్ ఏఈకి లేఖలు పంపారు.



ఒంటిపై పెట్రోలు పోసుకుంటున్న రైతు అనేష్‌రెడ్డి

కల్తీ పాల తయారీదారుడి అరెస్ట్

భువనగిరి రూరల్, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : కల్తీ పాలు తయారు చేసి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి రూరల్ ఎస్‌ఐ అనిల్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భువనగిరి మండలం మన్నెవారిపంపు గ్రామానికి చెందిన సామల సత్తిరెడ్డి తన ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా కృత్రిమ పాలను తయారుచేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు గురువారం ఉదయం తనిఖీ చేశామన్నారు. ఇందులో 80లీటర్ల కల్తీ పాలు, 5 కిలోల దోల్పూర్ ఫ్రెష్ స్కీమ్డ్ మిల్క్‌పౌడర్ ప్యాకెట్లు, 500 మిల్లీ లీటర్ల హైడ్రోజన్ పెరాక్సైడ్, 400 మిల్లీలీటర్ల ఎసిటిక్ యాసిడ్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. కల్తీ పాలను హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో విక్రయిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న కల్తీ పాలు, తయారీకి వినియోగించే రసాయనాలు

అంత్యక్రియలకు వెళ్లి వస్తుండగా దూసుకొచ్చిన ట్యాంకర్

• ద్విచక్రవాహనాన్ని ఢీకొని మేస్త్రి మృతి

కేతేపల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : లారీ ఢీకొని రోడ్డు దాటుతున్న ద్విచక్రవాహనదారుడు దుర్మరణం చెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని కొర్లపహాడ్ స్టేజీ వద్ద హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారిపై గురువారం సాయంత్రం జరిగింది. ఈ ప్రమాదంలో శరీరం నుజ్జునుజ్జయ్యింది. ఎస్‌ఐ సతీష్‌వర్మ, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన జిల్లా వెంకన్న(48) సుతారి మేస్త్రిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వెంకన్న సూర్యాపేట జిల్లాలోని పిల్లలమర్రి గ్రామంలోని బంధువుల ఇంట్లో అంత్యక్రియలకు హాజరై ద్విచక్రవాహనంపై గురువారం సాయంత్రం స్వగ్రామానికి పయనమయ్యాడు. హైవేపై వెళ్తున్న వెంకన్న వ్యక్తిగత పనిమీద కొర్లపహాడ్ గ్రామంలోకి వెళ్లి తిరిగి చందుపట్లకు వెళ్లేందుకు స్థానిక బస్‌స్టేజీ వద్ద గల జంక్షన్‌లో హైవేను దాటుతున్నాడు. అదే సమయంలో హైదరాబాద్ వైపు నుంచి విజయవాడ వైపునకు వెళ్తున్న యాసిడ్ ట్యాంకర్ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. దీంతో వెంకన్న సహా బైక్ ట్యాంకర్ కింద ఇరుక్కుపోయింది. ట్యాంకర్ దాదాపు ఎనిమిది మీటర్ల దూరం వెళ్లి డివైడర్‌ను ఢీకొని నిలిచిపోయింది. దీంతో వెంకన్న తల మినహా శరీర భాగాలు ముక్కలు నుజ్జయ్యింది. స్థానికుల సమాచారంతో కేతేపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని లారీలో ఇరుక్కుపోయిన ద్విచక్రవాహనాన్ని క్రేన్ సాయంతో తొలగించి మృతుడి శరీర భాగాలను ఒక్కచోటికి చేర్చి పోస్టుమార్టం కోసం నకిరేకల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

వెంకన్నకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉండగా కుమారుడు ఐదేళ్ల కిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు తెలిసింది. ఈ ప్రమాద సంఘటనపై ఆయన భార్య జిల్లా రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్‌ఐ సతీష్‌వర్మ తెలిపారు.

సూర్యాపేట జిల్లాలో నేడు మంత్రి ఉత్తమ్ పర్యటన



హుజూర్‌నగర్, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లాలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం పర్యటించనున్నారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. హుజూర్‌నగర్ మండలం వేపల సింగారంలో రూ.2.31 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు, హుజూర్‌నగర్‌లో రూ.2.20 కోట్లతో నిర్మించే లక్కవరం రోడ్డుకు, రూ.8కోట్లతో నిర్మించే నీటి పారుదల శాఖ కార్యాలయాల శంకుస్థాపన చేయనున్నారు. అదేవిధంగా ఏరియా ఆసుపత్రిలో బ్లడ్‌బ్యాంక్‌ను ప్రారంభించనున్నారు. అనంతరం విద్యుత్ డీఈ కార్యాలయం ప్రారంభించి, అనంతరం పట్టణ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం గరిడేపల్లి మండలం పొనుగోడు, కల్మల్‌చెరువు, గానుగబండ, నేరేడుచర్ల మండలం దిర్శించర్ల రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారు. అంతకు ముందు కోదాడ నియోజకవర్గంలో ఆయన పర్యటిస్తారు. అక్కడే ఎత్తిపోతల పథకాలపై సమీక్షా నిర్వహించనున్నారు.

వైద్యసేవల్లో రాజీ లేదు: రివర్ ఆసుపత్రి

మిర్యాలగూడ అర్బన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : వైద్యసేవల విషయంలో రాజీపడని విధంగా తమసంస్థలు పనిచేస్తున్నాయని, ఆసుపత్రి ప్రతిష్ఠను దిగజార్చే ఉద్దేశంతో అసత్య ఆరోపణలు చేస్తున్నారని నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని రివర్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడలోని ఆసుపత్రిలో విలేకరులతో మాట్లాడుతూ వాస్తవాలను పక్కకు పెట్టి నిరాధారమైన ఆరోపణలతో కొందరు అధికారులకు తప్పుడు సమాచారం ఇస్తున్నట్లు భావిస్తున్నామన్నారు. ఈ నెల 1న తమ ఆసుపత్రికి వచ్చిన రోగి కేవలం 6గంటలు మాత్రమే చికిత్స పొందారని, సదరు రోగి ఆరోగ్య పరిస్థితి విషమిస్తున్న తరుణంలో వైద్యసిబ్బంది అతడి ప్రాణాన్ని కాపాడే ప్రయత్నం చేశారన్నారు. అయినప్పటికీ రోగి ఆరోగ్యం సహకరించకపోవడంతో మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేశామన్నారు. రోగి మృతి విషయంలో ఆసుపత్రి వైద్యుల తప్పిదం ఏ మాత్రం లేదన్నారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ వార్డులో చేరుతున్న రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడమే కాకుండా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ వైద్యసేవల్లో అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని అధికారులకు తప్పుడు సమాచారం అందించి తమ ఆసుపత్రి ప్రతిష్ఠకు భంగం కలిగించే ప్రయత్నం చేశారన్నారు. అధికారులు సైతం నిజనిర్ధారణ చేయకుండానే మీడియాకు సమాచారం ఇవ్వడం సరికాదన్నారు. తప్పుడు ఆరోపణలు, వాస్తవాలకు విరుద్ధంగా జరిగిన ప్రచారంపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ నాగరాజు తనిఖీలకు ఆదేశించడంపై పూర్తిస్థాయి నివేదిక అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

నూతన కార్మిక చట్టాలతో అన్యాయం



సంజీవరెడ్డిని సన్మానిస్తున్న నాగన్నగౌడ్

హుజూర్‌నగర్, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : నూతన కార్మిక చట్టాలతో మోదీ ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేయాలన్న కుట్ర చేస్తోందని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డితో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మిక చట్టాలను మార్చేందుకు కుట్ర చేస్తోందన్నారు. దేశంలోని అన్నిసంఘాలు నూతన చట్టాలపై ఉద్యమిస్తున్నాయన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా సంజీవరెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో ప్రణీత్, శంకర్, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

మతతత్వ రాజకీయాలు దేశ భవిష్యత్‌కు ప్రమాదం



నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న మాట్లాడుతున్న యాదగిరిరావు

నేరేడుచర్ల, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మతతత్వ రాజకీయాలు దేశానికి పెను ప్రమాదంగా మారాయని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. గురువారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలోని అరబండి ఓంకార్‌భవన్‌లో నిర్వహించిన సీపీఎం మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. మతం అనేది ప్రజల జీవన విధానంలో భాగంగా ఉందన్నారు. మతాన్ని రాజకీయాలకు ఉపయోగించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తోందన్నారు. బీజేపీని గద్దె దించాలన్నారు. మతం ముసుగులో దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతుందన్నారు. సీపీఎం మతానికి వ్యతిరేకంకాదని, మతోన్మోదానికి వ్యతిరేకమన్నారు. అంతకుముందు పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకుడు బాబూరావు ఆవిష్కరించారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ముల్కలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, సిరికొండ శ్రీనివాసు, అల్వాల శ్రీధర్, మర్రి నాగేశ్వరావు, కట్ట మధుబాబు, మామిడి నాగ సైదులు, బుడిగె ధనుంజయ, విలోచనరాణి, మచ్చ సోమయ్య, శ్రీనివాస్, అప్పారావు, సైదులు, వెంకటయ్య, రాములమ్మ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి



నాగయ్య(ఫైల్‌ఫొటో)

పెన్‌పహాడ్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలంలో గురువారం విద్యుదాఘాతంతో ఓ రైతు మృతి చెందాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నాగులపాటిఅన్నారం గ్రామానికి చెందిన దొంతగాని నాగయ్య ఆలియాస్ మీనాస్(47)తన రెండు ఎకరాలతో పాటు మరో మూడు ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. గురువారం పొలంలో దుక్కికి నీళ్లు పెట్టేందుకు వెళ్లాడు. ఆ సమయంలో స్థానిక రైతు తమ బోరు మరమ్మతు కోసం ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేశాడు. మరమ్మతు అనంతరం ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ సరఫరాను పునరుద్ధరించకుండా వెళ్లిపోయాడు. ఈ క్రమంలో నాగయ్య ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి ఆన్ చేస్తుండగా ఆన్‌చేసే రాడ్డుకు తీగలు తగిలి విద్యుత్ సరఫరా కావడంతో స్పృహతప్పి పడిపోయాడు. గమనించిన రైతులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య వెంకటమ్మ, కుమార్తె శ్రావణి, కుమారుడు నరేష్ ఉన్నారు.

తాటిచెట్టు పైనుంచి పడి ...

నూతనకల్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం మిర్యాల గ్రామంలో తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు గురువారం సాయంత్రం మృతి చెందాడు. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఆ గ్రామానికి చెందిన అనంతుల లింగయ్య(50) రోజు మాదిరిగానే గ్రామశివారులో తాటిచెట్టు ఎక్కుతుండగా మోకు జారి పైనుంచి కిందపడ్డాడు. ఒకేసారి శబ్దం రావడంతో పక్కనే ఉన్న రైతు అనంతుల రవి చూసి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చాడు. తీవ్రగాయాలైన లింగయ్యను 108 వాహనంలో సూర్యాపేటకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. లింగయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. లింగయ్య కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని నాయకులు అనంతుల శ్రీనివాస్, దరిపెల్లి వీరన్న, గునగంటి వెంకన్న, యామగాని రమేష్, మెంచు లింగమల్లు ప్రభుత్వాన్ని కోరారు.



లింగయ్య(ఫైల్‌ఫొటో)

గుండెపోటుతో రిటైర్డ్ బీపీఎం



యాదగిరిరెడ్డి(ఫైల్‌ఫొటో)

కేతేపల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి):నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ బ్రాంచ్ పోస్టుమాస్టర్ అలుగుబెల్లి యాదగిరిరెడ్డి(67) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం తీవ్ర అనారోగ్యానికి గురైన ఆయన్ను కుటుంబసభ్యులు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ యాదగిరిరెడ్డి గురువారం గుండెపోటుకు గురయ్యారు. వైద్యులు చికిత్స అందిస్తుండగానే మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. యాదగిరిరెడ్డి మృతదేహానికి నకిరేకల్ ఎమ్మెల్యే సతీమణి వేముల పుష్ప నివాళులర్పించారు. ఆమెతో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బయ్యు ముత్తయ్య, వివిధ పార్టీల నాయకులు ఏ.అశోక్‌రెడ్డి, మట్టి సాల్మన్, ఎస్.జేజయ్య, బీరం జాన్ రెడ్డి, ఏ.మహేందర్‌రెడ్డి, జే.వెంకటనర్సయ్యయాదవ్, ఏ.జోగిరెడ్డి, ఏ.వీరాచారి, ఏ.వెంకట్‌గౌడ్ నివాళులర్పించారు.

అనారోగ్యంతో బాధపడుతూ ఆత్మహత్య



నర్సయ్య(ఫైల్‌ఫొటో)

మోత్కూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మునిసిపల్ కేంద్రంలో పద్మశ్రీ కిరాణ దుకాణం యజమాని దోర్నాల నర్సయ్య(50) గురువారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీస్ ఇన్‌స్పెక్టర్ సీ వెంకటేశ్వర్లు, పట్టణ వాసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం రోజులానే తెల్లవారు జామునే నిద్రలేచిన నర్సయ్య వ్యాయామం కోసం ఇంటిపైనున్న గదిలోకి వెళ్లాడు. చాలాసేపటి వరకు ఆయన కిందికి రాకపోవడంతో భార్య రాజ్యలక్ష్మి పైకి వెళ్లి చూసే సరికి ఉరి వేసుకుని కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీసులు వచ్చి చూసే సరికి మృతి చెంది ఉన్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఆస్పత్రికి తరలించారు. అనారోగ్యంతో బాధపడుతూ తన భర్త ఉరి వేసుకున్నాడని భార్య రాజ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు పోలీస్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

రేపటి నుంచి
ఆందోళ్‌మైసమ్మ బోనాల ఉత్సవాలు

● మూడు రోజుల పాటు నిర్వహణ



ఉత్సవాలకు ముస్తాబైన ఆందోళ్‌మైసమ్మ దేవాలయం (ఇన్‌సెట్‌లో) అమ్మవారు

చౌటుప్పల్‌రూరల్, జూలై 10(ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం పరిధి హైదరాబాద్ విజయవాడ జాతీయరహదారి పక్కన వెలిసిన ఆందోళ్‌మైసమ్మ దేవాలయం బోనాల పండుగకు ముస్తాబైంది. బోనాల ఉత్సవాలు ఈ నెల 12వ తేదీ నుంచి వైభవంగా జరగనున్నాయి. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న ఆందోళ్ మైసమ్మ బోనాల ఉత్సవాలు ప్రతీ సంవత్సరం ఆషాఢమాసం ఆదివారం రోజున సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారు. ఈ బోనాల ఉత్సవాలకు ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు, రంగారెడ్డి, హైదరాబా ద్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. ముఖ్యంగా వాహనపూజలకు ఈ దేవాలయం ప్రత్యేకత. ఈ అమ్మవారిని దర్శిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని భక్తుల నమ్మకం. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్‌దీపాలు, చలువ పందిళ్లతో అందంగా అలంకరించారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రతీ రోజూ అన్నదాన కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం ఉదయం అఖండదీపారాధనతో ప్రారంభమయ్యే ఉత్సవాలు మూడు రోజుల పాటు జరగనున్నాయి. ఆదివారం బోనాల ఉత్సవం వైభవంగా నిర్వహిస్తారు. అధిక సంఖ్యలో మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించనున్నారు. ఉత్సవాల నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి, ఈవో మోహన్‌బాబు, ధర్మకర్తలు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాల ఉత్సవాలు విజయవంతం చేయాలని చైర్మన్, ఈవో కోరారు.

జాతీయ అవార్డు గ్రహీతలకు సన్మానం

చేనేతరంగానికి మరింత వన్నె తెచ్చారని మంత్రి తుమ్మల కితాబు



నర్మద, పవన్‌ను సన్మానిస్తున్న చేనేత జౌళిశాఖ మంత్రి నాగేశ్వరరావు

సంస్థాన్‌నారాయణపురం జూలై 10(ఆంధ్రజ్యోతి): సంస్థాన్‌నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన జాతీయ చేనేత అవార్డు గ్రహీతలు గజం నర్మద, గూడా పవన్‌లను గురువారం చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సన్మానించారు. జాతీయస్థాయిలో రాష్ట్రం నుంచి ఎంపికై సత్తా చాటిన వారిని హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు చేనేత జౌళిశాఖ అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మారుమూల గ్రామం నుంచి జాతీయస్థాయికి ఎదిగిన వీరి కళా నైపుణ్యాన్ని అభినందించారు. రాష్ట్రం నుంచి జాతీయ పురస్కారాలు సాధించి చేనేతరంగానికి మరింత వన్నె తెచ్చారని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్
విడుదల చేసే వరకు పోరాటం

● ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్



ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నాలో మాట్లాడుతున్న శంకర్

నల్లగొండరూరల్, జూలై 10(ఆంధ్రజ్యోతి): స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసే వరకు సమరశీల పోరాటాలు చేస్తామని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) కేంద్ర కమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్ అన్నారు. ఎస్ఎఫ్ఐ నల్లగొండ డివిజన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాకు ఆయన హాజరై మాట్లాడారు. ఆరేళ్లుగా స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఏ ప్రభుత్వాల భిక్ష కాదని అన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మారుపాక కిరణ్, సాయి, కావ్య, మాధవి, దేవి మంజుల, కల్పన శృతి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు అందించాలి

● జేడీఏ శ్రవణ్‌కుమార్



ఎరువుల దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న జేడీఏ శ్రవణ్‌కుమార్

త్రిపురారం, జూలై 10(ఆంధ్రజ్యోతి): డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను గురువారం ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలన్నారు. ఎవరైనా ఎరువులు, విత్తనాలు అధిక ధరకు, నాసిరకానికి విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డీలర్లు ఈపాస్ యంత్రం ద్వారా మాత్రమే ఎరువులు విక్రయించాలని సూచించారు. రైతులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలని ఆదేశించారు. మండలంలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులు ఎక్కువ మొత్తంలో కాకుండా అవసరం ఉన్నంత వరకే కొనుగోలు చేయాలని సూచించారు. ఆయన వెంట ఏడీఏ సరిత, ఏవో పార్వతిచౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

బుద్ధవనం అభివృద్ధికి కృషి

● మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి
● బుద్ధవనంలో ఘనంగా ధర్మచక్ర ప్రవర్తన దినోత్సవం
● హాజరైన బాలీవుడ్ నటుడు గగన్‌మాలిక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

నాగార్జునసాగర్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ బౌద్ధ క్షేత్రమైన నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో 274 ఎకరాల్లో నిర్మితమైన బుద్ధవనం ప్రాజెక్టుకు కులమతాలు, రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేయడానికి తన వంతుగా కృషి చేస్తానని సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. గురువారం ఆషాఢ పౌర్ణమి సందర్భంగా బుద్ధవనంలో నిర్వహించిన ధర్మచక్ర ప్రవర్తన దినోత్సవానికి ఆయన ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, బాలీవుడ్ సినీనటుడు గగన్‌మాలిక్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు.



బుద్ధవనంలో మొక్కను నాటి నీళ్లు పోస్తున్న మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి

ఐపీఎస్ చారుసిన్హా బహూకరించిన గయ నుంచి తీసుకువచ్చిన బోధి మొక్కను ధ్యానవనంలో మాజీ మంత్రి నాటారు. అనంతరం మహాస్తూపం దిగువన ఉన్న సమావేశ మందిరంలో బుద్ధజ్యోతిని వెలిగించారు. బౌద్ధ సంప్రదాయం ప్రకారం చాంటింగ్ (ప్రార్థన) చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. గౌతమ బుద్ధుని గొప్పతనాన్ని, సాధారణ జీవితాన్ని ప్రపంచమంతా పాటిస్తుందన్నారు. ధమ్మ జీవితాన్ని గడుపుతూ సంఘజీవిగా సమానత్వ సంఘాన్ని నిర్మించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ బుద్ధవనం సాగర్ హిల్‌కాలనీలో ఉండటానికి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కృషి ఎంతో ఉందని అన్నారు. బుద్ధవనాన్ని ఏపీలోని అనుపు వద్ద నిర్మించాలని నాటి పాలకులు చూస్తే జానారెడ్డి పట్టుబట్టి తెలంగాణలో సాగర్ హిల్‌కాలనీలో నిర్మించేలా చేసినట్లు ఆయన గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర సహకారంలో బుద్ధవనాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

చాకలి గట్టుపై కాటేజీలు
ఏర్పాటు చేయాలి : మల్లేపల్లి లక్ష్మయ్య

అంతర్జాతీయ బౌద్ధ క్షేత్రంగా విరాజిల్లుతున్న సాగర్ జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండకు దేశ విదేశాలకు చెందిన బౌద్ధ మతస్థులు, మాంక్‌లు వచ్చి అదే రోజు వెళ్తున్నారు. వారు ఉండటానికి నాగార్జునకొండకు పక్కనే ఉన్న చాకలి గట్టుపై కాటేజీలు నిర్మిస్తే వారం రోజుల పాటు ఇక్కడే ఉండే అవకాశం ఉంటుందని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య అన్నారు. చాకలిగట్టును పర్యాటకంగా అభివృద్ధి చేయాలని అన్నారు. అంతేకాకుండా నాగార్జునకొండపై 150 అడుగులు ఎత్తులో బుద్ధుని విగ్రహం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జానారెడ్డి

పర్యాటక శాఖ లాంచీలో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య, బాలీవుడ్ నటుడు గగన్ మాలిక్ జలాశయం మధ్యలో ఉన్న చాకలిగట్టును పరిశీలించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, బుద్ధవనం ఈవో శాసన, ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్ర, డీఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ నజీస్, శ్యాం, సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ ముత్తయ్య, కేశవ్ అజ్మీర, ఎంజీయూ విద్యార్థులు మరియు బౌద్ధ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బుద్ధవనంలో బౌద్ధ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలి
- గగన్ మాలిక్, బాలీవుడ్ నటుడు



బుద్ధవనంలో బౌద్ధ విశ్వవిద్యాలయం, పాఠశాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని బాలీవుడ్ నటుడు గగన్ మాలిక్ అన్నారు. ప్రపంచ దేశాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా బుద్ధవనం ప్రాజెక్టు నిలుస్తుందని అన్నారు. బుద్ధవనం ప్రశస్తిని ప్రపంచ దేశాలకు తెలియజేయడానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. అనంతరం వరల్డ్ బ్యాంకు కన్సల్టెంట్ రవిశంకర్ మాట్లాడుతూ ఉత్తర భారతదేశం నుంచి పర్యాటకులు బుద్ధవనానికి వచ్చేలా ఆకర్షించడానికి వరల్డ్‌బ్యాంకు సహకారం అందిస్తుందన్నారు.

యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా నిత్య పూజలు

యాదగిరిగుట్ట, జూలై 10(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దివ్యక్షేత్రంలో గురువారం నిత్య కైంకర్యాలు పాంచారాత్రగమ శాస్త్రరీతిలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలు, ముత్యాలు, బంగారు, వజ్రవైఢూర్యాలతో దివ్యమనోహరంగా అలంకరించిన అర్చకులు గజవాహన సేవలో తీర్చిదిద్ది వేద మంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల నడుమ సేవోత్సవం చేపట్టారు. ఉత్సవమూర్తులను కల్యాణ మండపంలో అధిష్టింపజేసి, విష్వక్సేనుడి తొలిపూజలతో కల్యాణతంతు కొనసాగింది. కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి శేషవస్త్రాలు, ఆశీర్వచనం అందజేశారు. ముందుగా సుదర్శన శతక పఠనంతో హోమం పూజలు నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో నిత్య పూజలు సంప్రదాయ రీతిలో జరిగాయి. కొండపైన శివాలయంలో పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామికి నిత్య పూజలు, యాగశాలలో నిత్య రుద్రహవనం శైవాగమ పద్ధతిలో నిర్వహించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.12,65,124 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో వెంకట్రావు తెలిపారు.



స్వామిఅమ్మవార్లకు హారతి నివేదిస్తున్న అర్చకుడు

వైభవంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహుని కల్యాణం

మఠంపల్లి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మీ నృసింహుని క్షేత్రంలో శ్రీరాజ్యలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీ నరసింహుని నిత్యకల్యాణం వైభవంగా నిర్వహించారు. వేదపండితులు తూమాటి రామాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఆంజనేయచార్యులు ఆధ్వర్యంలో గురువారం ఆలయంలో కల్యాణాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత భక్తవత్సలుడికి నిజాభిషేకం, నిత్యార్చనలు చేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ఆర్జిత కైంకర్యాలు నిర్వహించారు. కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూడళ్లలో దేవుళ్ల విగ్రహాల ఏర్పాటుకు సన్నాహాలు

● అధికారులతో ఆలయ ఈవో సమీక్ష

యాదగిరిగుట్ట, జూలై 10 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిధిలో కొండకింద ప్రధాన కూడళ్లకు దేవుళ్ల నామకరణం చేసేందుకు దేవాదాయ కమిషనర్, ఆలయ ఈవో ఎస్. వెంకట్రావు సంకల్పించారు. ఈ మేరకు గత నెల 12వ తేదీన వైకుంఠద్వారం కూడలికి (సర్కిల్) అభయాంజనేయ, సూట్ కూడా కూడలికి గరుడ, కొండపైకి వెళ్లే టోల్‌గేట్ వద్ద కూడలికి రామానుజ, గండిచెరువు సమీపంలో (మల్లాపురం వెళ్లే రోడ్డు) యాదర్షి నామకరణం చేశారు. కొండ చుట్టూ ఉన్న ప్రధాన కూడళ్లకు దేవుళ్ల పేరుతో నామకరణం చేస్తే సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడకు తరలివచ్చే భక్తులు గుర్తింపునకు చౌరస్తాలకు నామకరణం చేసినట్లు ఈవో వెల్లడించారు. ప్రధానంగా కూడళ్లలో దేవుళ్ల విగ్రహాల ఏర్పాటు సన్నాహాలు మొదలుపెట్టారు. ఇందులో భాగంగా గురువారం విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు కొండ చుట్టూ కూడళ్లను పరిశీలించి ఎటు వైపు నిలపాలని సమీక్షలో చర్చ జరిపారు. సమీక్షలో అనువంశిక ధర్మకర్త భాస్కరాయణ నరసింహమూర్తి, డీఈవో దోర్బల భాస్కరశర్మ, ప్రధానార్చకులు నల్లందీగల్ లక్ష్మీనరసింహచార్యులు, కాండూరి వెంకటాచార్యులు, స్తపతులు వల్లినయగం, బాలసుబ్రమణ్యం, సివిల్ విభా గం ఈఈ జిల్లెల దయాకర్‌రెడ్డి, ఎలక్ట్రికల్ ఈఈ వెంకటరామరావు, సివిల్ ఏఈ గూడెం శ్రీనివాస్‌రెడ్డి, ఎస్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ శేషగిరిరావు ఉన్నారు. వన మహోత్సవంలో భాగంగా గురువారం కొండకింద ఆధ్యాత్మిక వాడల్లో వ్రత మండపం, కల్యాణకట్ట, అన్నదానసత్రం తదితర ప్రదేశాల్లో ఈవో ఆదేశాల మేరకు పనస, కదంబ, వేప, ఉసిరి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏఈవో గజ్వేల్లి రమేష్‌బాబు, ఆలయ, ఎస్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రధాన కూడలి మ్యాపును పరిశీలిస్తూ వద్ద స్తపతులు, అధికారులతో చర్చిస్తున్న ఈవో వెంకట్రావు

నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలి

● దేవరకొండ ఏఎస్పీ మౌనిక

గుర్రంపోడు,జూలై 10(ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని దేవరకొండ ఏఎస్పీ మౌనిక అన్నారు. నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని వెంకటాపురం(ఎస్), తేనేపల్లి గ్రామాల్లో గ్రామస్థుల సహకారంతో గురువారం ఏర్పాటు చేసిన 12 సీసీ కెమెరాలను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. గంజాయి వాడకంతో జీవితాలు నాశనం అవుతున్నాయని, ఎక్కడైనా గంజాయి వాడుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అధిక వడ్డీకి ఆశపడి, చిట్టీల పేరుతో ప్రజలు మోసపోవద్దని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పాటించాల్సిన నియమ నిబంధనలను ప్రజలకు వివరించారు. నేరాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచనున్నట్లు పేర్కొన్నారు. గ్రామపోలీస్ వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో కొండమల్లేపల్లి సీఐ నవీన్‌కుమార్, గుర్రంపోడు ఎస్ఐ పసుపులేటి మధు, మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్, తగుళ్ల సర్వయ్యయాదవ్, పగిళ్ల లాలయ్య తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏఎస్పీ మౌనిక

చెర్వుగట్టుపై వైభవంగా మాస కల్యాణం

నార్కట్‌పల్లి, జూలై 10(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం మాస కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వరశర్మ, సహార్చకులు శ్రీకాంత్‌శర్మ, సతీశ్‌శర్మ, సురేశ్‌శర్మ, వేదపండితుల మంత్రోచ్చారణలు, సన్నాయి వాయిద్యాల నడుమ స్వామివారి మాస కల్యాణాన్ని ఘనంగా ని ర్వహించారు. పలువురు దంపతులు స్వామివారి క ల్యాణం వద్ద కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



చెర్వుగట్టుపై మాస కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

గోపలాయపల్లి గుట్టపై: మండలంలోని గోపలాయపల్లి గుట్టపై రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కల్యాణాన్ని నిర్వహించారు. గుట్టపై ఉన్న వేదపాఠశాల విద్యార్థులతో కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణోత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,ఔరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం తేది: 24.07.2025 వేలం చిరునామా:శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్.నం. 1-8-301 ,మొదటి అంతస్తు, APSRTC బస్టాండ్ దగ్గర,హనుమకొండ రోడ్,భువనగిరి,యాదాద్రి భువనగిరి-508116.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MTHKUPJ2501100003	NARSAIAH SAJJANA	MTHKUPJ2411010001	SAHADEV MALYALA
BHONGPJ2501250003	SHIVAKUMAR GUNUGUTLA		

వేలం తేది: 24.07.2025 వేలం చిరునామా:శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్.నం. 3-206/1 ,మొదటి అంతస్తు, ఎన్.హెచ్-9,చౌటుప్పల్,యాదాద్రి భువనగిరి-508252.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
VLIGNPJ2501100001	ANUSHA BASANI		

వేలం తేది: 24.07.2025 వేలం చిరునామా:శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్.నం. 17-7/1 ,క్లాత్ మార్చెంట్‌సాన్ బిల్డింగ్ MM కోర్టు దగ్గర,దేవరకొండ-508248.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
DEVKDPJ2410040010	BHASKAR REDDY MUNUKUNTLA	DEVKDPJ2501200012	NETHALLA ANIL
		DEVKDPJ2410250007	KADARI SWATHI

వేలం తేది: 24.07.2025 వేలం చిరునామా:శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్.నం. 14-156,లింగగిరి రోడ్,ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా,హుజూర్‌నగర్-508204.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
HUZRNPJ2501070001	VENKATESH YALLAVULA	HUZRNPJ2501220014	NAGARAJU NANDIGAMA
HUZRNPJ2501080009	SAIDULU SHAIK	HUZRNPJ2501220011	VENKANNA KASTHALA
HUZRNPJ2501200006	LALBHI SHAIK	HUZRNPJ2501220012	HEMLA SOUDASOTH
HUZRNPJ2501200005	LALBHI SHAIK	HUZRNPJ2410240004	ANASURYA BHEEMAPANGU
HUZRNPJ2501200002	SWAMI SOUDHASOTHU	HUZRNPJ2501270007	HUSSEN BANDARU
HUZRNPJ2501200014	RAMYA PITTALA	HUZRNPJ2501270008	HUSSEN BANDARU
HUZRNPJ2501210002	NARESH NAIK LAVUDYA		

వేలం తేది: 24.07.2025 వేలం చిరునామా:శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్.నం. 5-4-87,88,రెండవ అంతస్తు,హరిదీప్ సిల్క్స్ ప్రక్కన,ప్రకాశం బజార్,నల్గొండ -508001.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
NLGNDPJ2501080002	RACHAKONDA PRUDVIRAJ	NLGNDPJ2501160001	MADASU NAGARAJU
NLGNDPJ2501150001	GAUJI HARI HARARAO	NLGNDPJ2501200001	DEEKONDA BALAKRISHNA
NLGNDPJ2501150004	GAUJI HARI HARARAO	NLGNDPJ2501210002	GAUJI HARI HARARAO
NLGNDPJ2501160003	GAUJI HARI HARARAO	NAKRLPJ2410220002	ISAK ADIMOLLA
NLGNDPJ2501160006	PARVATHAMMA BATTU	NLGNDPJ2501220004	ANVAR SHAIK

వేలం తేది: 24.07.2025 వేలం చిరునామా:శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్.నం. 1-4-249,మొదటి అంతస్తు,కూడా రోడ్,కొత్త బస్టాండ్ దగ్గర,సూర్యపేట,సూర్యపేట జిల్లా -508213.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
SRYPTPJ2501150002	BADARABOINA RAJU	SRYPTPJ2501210002	CHAMUNDESWARI ORUSU
SRYPTPJ2501170001	KRISHNA KOLA		
SRYPTPJ2410190002	RAVI VEERABOINA	SRYPTPJ2501290002	SHAIK KHASIMBI SHAIK
SRYPTPJ2410210006	JANAKIRAMULU YALKA	SRYPTPJ2501300002	YAKUB SHAIK

వేలం తేది: 24.07.2025 వేలం చిరునామా:శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్.నం. 19-862 , గ్రౌండ్ ఫ్లోర్,హనుమాన్‌పేట,సాగర్ రోడ్,మిర్యాలగూడ.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MRLG2PJ2501080003	MALOTHU SANKAR	MRLGDPJ2501180005	RAGHAVAREDDY POLEPALLI
MRLG2PJ2501090004	INDRAJA MANDA		
MRLG2PJ2410210001	CHITTIBABU NENAVAT	MRLGDPJ2501240003	MADHAVI ORUGANTI
MRLG2PJ2501240002	BEEMARAJU THURAKA	MRLGDPJ2501270009	PERAM ADILAKSHMI
MRLG2PJ2501290001	MIRIYAM MUNDLAGIRI	MRLGDPJ2501290006	KOMERA PARVATHI
MRLG2PJ2501310006	LAKSHI GOGULA	MRLGDPJ2501300013	SAIDI DHANAVATH

వేలం తేది: 25.07.2025 వేలం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం. 1-8-588, 3 వ అంతస్తు, వైష్ణవి హీరోహోండా షోరూంపైన,నక్కలగుట్ట,హనుమకొండ .

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
ALWLPJ2501030001	M R ARUN KUMAR	ALERPJ2501220009	NARESH JILLA
TRMLGPJ2501090004	THURKA SWETHA	ALERPJ2501240004	DIVYA SURAVARAM
TRMLGPJ2410140002	DESAVENI RAMBABU	ALERPJ2501240010	SHIVA ALUGALA
ALERPJ2501160002	VADLA SIDDULU	ALERPJ2501270002	MORIGADI BHAGYAMMA GOUD
ALERPJ2501170005	PAKALA HARIVARDHAN		
ALWLPJ2501210001	KAREEM SHAIKABDUL	ALERPJ2501280006	SOPPARI YADAGIRI
ALERPJ2501210009	BAKI RAMCHANDHAR	ALERPJ2502010008	CHITTOJU RAMACHARY

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు **శ్రీ టి.పురుషోత్తమ్ ఏరియా హెడ్ ను** సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిభంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 11.07.2025
స్థలం: మిర్యాలగూడ

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

నాంపల్లి, జూలై 10(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సుంకిశాల మాజీ సర్పంచ్ బాష్పాక రాములు అన్నారు. శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి సహకారంతో మండలంలోని పాటిమీది గూడెం గ్రామానికి చెందిన బోదాసు వెంకటమ్మకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.39వేల చెక్కును ఆమెకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, పల్లపు శోభన్ బాబు, బొమ్ము వెంకటయ్య బోదాసు నాగరాజు పాల్గొన్నారు.

యూరియా కొరత నివారించాలి

చిట్యాల, జూలై 10(ఆంధ్రజ్యోతి): యూరియా కొరత నివారించాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ, అరూరి శ్రీను కోరారు. రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నెల్లికంటి నర్సింహ, పంది నరేష్, దేశబోయిన నర్సింహ, నాతి వెంకట్రామయ్య, రూపని ఇద్దయ్య పాల్గొన్నారు.

బస్టాండ్ లేక అవస్థలు

● ప్రభుత్వ మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు
● మౌలిక వసతులు మృగ్యం
● నాంపల్లి మండల కేంద్రంలో ప్రయాణికుల తిప్పలు


నాంపల్లి మండల కేంద్రంలో బస్టాండ్

నాంపల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): పేరుగొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మారింది నాంపల్లి మండల కేంద్రం పరిస్థితి. మండల కేంద్రంలో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. మండల కేంద్రంలో బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. నిలువ నీడ లేక దుకాణాల మాటున ఉండాల్సిన పరిస్థితి. మౌలిక సదుపాయాలు కల్పించడంలో అటు పాలకులు, ఇటు అధికారులు విఫలమయ్యారు. దీంతో ప్రజల పరిస్థితి అధ్వానంగా మారింది.

నాంపల్లి పేరుకే మండల కేంద్రం, పెద్ద గ్రామ పంచాయతీ. నాంపల్లికి వచ్చే ప్రజలకు బస్టాండ్ లేక నీడ కరువైంది. దీంతో బస్సుల కోసం దుకాణాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి. ప్రజలకు కనీస అవసరాలు సమకూర్చలేని దుస్థితి. వివిధ పనుల నిమిత్తం వివిధ ప్రాంతాల నుంచి మండల కేంద్రానికి వచ్చేవారికి మౌలిక వసతులు అందని ద్రాక్షగా మారింది. దాహం వేస్తే గుక్కెడు నీళ్ల కూడా ఉచితంగా దొరకని పరిస్థితి. చివరికి ఒకటి వచ్చినా, రెండు వచ్చినా అవస్థలు పడాల్సిందే. మౌలిక వసతుల కల్పనలో గ్రామపంచాయతీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. శనివారం వారాంతపు సంత ఉండటంతో ఎక్కువమంది రాకపోకలు సాగిస్తుంటారు. తహసీల్దార్, పోలీస్‌స్టేషన్ ఎంపీడీవో కార్యాలయాలకు మండలంలోని ప్రజలు నిత్యం పలు పనుల కోసం వస్తుంటారు. దేవరకొండ, మిర్యాలగూడ, నల్లగొండ డిపోలకు నాంపల్లి మీదుగా పలు ప్రాంతాలకు బస్సులు వెళ్తుండటంతో బస్సు డ్రైవర్లు, కండక్టర్లు మూత్రశాల లేక తీవ్రఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే మహిళా అధికారులు కూడా ఉదయం, సాయంత్రం సమయంలో బస్సుల కోసం వేసి చూస్తే ప్రదేశాల్లో టాయిలెట్స్ అవస్థలు పడుతున్నారు. నాంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలకు వచ్చే విద్యార్థులు ప్రయాణికులు ఈ ప్రభుత్వ మరుగుదొడ్లు లేకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. నాంపల్లి మండల కేంద్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే నాయకులు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

మరుగుదొడ్లు లేక ఇబ్బందులు



మండల కేంద్రంలో మౌలిక వసతులు లేక పలు ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా మహిళలు మరుగుదొడ్లు లేకపోవడం వల్ల తీవ్రంగా మానసిక ఆవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మండల కేంద్రంలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలి.

- నక్క చంద్రశేఖర్, సింగిల్‌విండో మాజీ చైర్మన్, నాంపల్లి

బస్టాండ్ నిర్మాణం చేపట్టాలి



పేరుకే మండల కేంద్రమైన పనుల నిమిత్తం నాం పల్లికి వచ్చే ప్రజలకు కనీసం నిలవడానికి నిలువ నీడ కరువైంది. మండలకేంద్రంలో బస్టాండ్ నిర్మా ణం చేపట్టాలి. పాఠశాలలకు కళాశాలకు వచ్చే విద్యార్థులు బస్టాండ్ లేకపోవడంతో షాపుల ముందు నిలబడుతూ ఇబ్బందులకు గురవుతున్నారు.

- నాంపల్లి సతీష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు, నాంపల్లి

వేణుగోపాలస్వామి ఆలయంలో సుదర్శన హోమం


నార్కట్‌పల్లి వేణుగోపాల స్వామి ఆలయంలో హోమంలో పాల్గొన్న భక్తులు

నార్కట్‌పల్లి, జూలై 10(ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి మండల కేంద్రంలో గల వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో పౌర్ణమి తిథిని పురస్కరించుకుని గురువారం సుదర్శన హోమాన్ని ఘనంగా నిర్వహించారు. యాజ్ఞికుడు కారంపూడి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో హోమ క్రతువు నిర్వహించారు. పలువురు దంపతులు హోమగుండం వద్ద జరిగిన పూజల్లో కూర్చున్నారు. ఈ సందర్భంగా కిషోర్‌లావణ్య దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ దోసపాటి ప్రసాద్ విశాలాక్షి దంపతులు, స్థానికులు, భక్తులు ఐతరాజు రమేష్, సామ కొండల్ రెడ్డి, బిళ్లకంటి శ్రీకాంత్, పసునూరి పాండురంగయ్య, జెరిపోతుల భరత్, దూదిమెట్ల స్రవంతి, రాధారపు విజయలక్ష్మి, బండారు రమేష్, పసునూరి రమేష్, కొప్పు భాగ్యమ్మ, రఘు తదితరులు పాల్గొన్నారు.

వరుణుడు కరుణించాలని కప్పకాముడు


వర్షాలు పడాలని కప్ప కాముడు ఆడుతున్న రైతులు

మర్రిగూడ, జూలై 10 (ఆంధ్రజ్యోతి): వరాలు లేక వేసిన పత్తి పంటలు ఎండిపోతున్నాయి. వరుణదేవుడు కరుణించాలని కోరుతూ గురువారం మండలంలోని సరంపేట గ్రామంలో గ్రామస్థులు కప్ప కాముడు నిర్వహించారు. నెల రోజుల నుంచి వర్షా లు కురియకపోవడంతో వేసిన పత్తి సాగు పంట నీరు లేక వాడిపోతుంది. త్వరగా వర్షాలు పడాలంటూ ఆ గ్రామ ప్రజలు మహిళలు కట్టెకు కప్పను కట్టి పురవీధులగుంట తిప్పుతూ డప్పులతో ఊరేగించారు. గ్రామస్థులు కప్ప మీద నీరు పోస్తూ వరుణ దేవునికి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

మూసీ నీటిని విడుదల చేయాలి


డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

కేతేపల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): వానాకాలం పంటల సాగుకోసం మూసీ కుడి కాల్వకు నీటిని విడుదల చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకులు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితు ల్లో ఆయకట్టు రైతులకు సాగునీటిని అందించాల్సిన అధికారులు మీనమేషాలు లె క్కించడం సరైందికాదన్నారు. ప్రాజెక్టులో నీళ్లు పుష్కలంగా ఉన్నా ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేయకపోవడమేమిటని ఆయన ప్రశ్నించారు. అధికారులు తక్షణమే స్పందించి ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేయాలని లేకుంటే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, నాయకులు ఎల్.రాజు, కోట లింగయ్య, సీహెచ్.నాగయ్య, కె.బాలయ్య, వి.వెంకన్న, సీహెచ్.సత్తయ్య, నీలం సైదులు, ఎస్.సత్తయ్య, ఎస్.వెంకన్న, వి.సౌదయ్య, జె.ఎల్లయ్య పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తే సహించేది లేదు

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్


జీవో ప్రతులను దహనం చేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

కనగల్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): పని గంటలను పెంచి కార్మిక హక్కులను కాలరాస్తే సహించేది లేదని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ హెచ్చరించారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో కార్మికుల పని గంటలు పెంచుతూ ప్రభుత్వం విడుదల చేసిన 282 జీవో ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం నాలుగు లేబర్‌కోడ్లను అమలు చేసి కార్మికులకు అన్యాయం చేస్తుందన్నారు. అది చాలదనట్లు రాష్ట్ర ప్రభుత్వం కార్మికులపై అధిక పని గంటల భారం మోపుతూ 282 జీవోను తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. తక్షణమే 282 జీవోను ఉపసహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎండీ.అక్రమ్, శంకర్, ఎస్‌కే. హలీం, శివ, సయ్యద్ అఫ్రోజ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల హామీలను అమలు చేయాలి


మంత్రి గడ్డం వివేక్‌కు వినతిపత్రం అందజేస్తున్న గోలి ప్రభాకర్

నకిరేకల్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముం దు ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలుచేయాలని తె లంగాణ వికలాంగుల హక్కు ల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోలి ప్రభాకర్ డిమాండ్ చేశారు. గురువారం మంత్రి గడ్డం వివేక్‌కు ఆ సంఘం ఆధ్వర్యంలో ప్రభాకర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు దివ్యాంగులకు పింఛన్ రూ.6వేలు, ఉచిత బస్సు సౌకర్యం, బ్యాక్‌లాగ్ పోస్టులు, ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. వెంటనే అమలుచేయాలని కోరారు. ఈ మేరకు మంత్రి వివేక్ మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

ధర్నాను విజయవంతం చేయాలి

● *భూ నిర్వాసితుల కమిటీ సభ్యులు*

మర్రిగూడ, జూలై 10(ఆంధ్రజ్యోతి): డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా చర్లగూడెం రిజర్వాయర్ ఏర్పాటుతో ముంపునకు గురైన చర్లగూడెం గ్రామ బాధిత భూనిర్వాసితులకు పునరావాసం ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, భూ పరిహారం చెల్లించాలంటూ శుక్రవారం కట్ట నిర్మాణ పనుల వద్ద ధర్నా చేయనున్నట్లు భూ నిర్వాసితుల కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ధర్నాకు చర్లగూడెం భూ నిర్వాసితులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. చర్లగూడెం రిజర్వాయర్ పనులు ప్రారంభించి 12 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు భూనిర్వాసితులమైన మాకు పునరావాసం కల్పించడం, అర్హులైన వారికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చెల్లించలేదని సభ్యులు వాపోయారు. మాకు న్యాయం జరిగేంత వరకు పనులు అడ్డుకొని ధర్నా కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.

ఉచిత కంటి వైద్యశిబిరం 13న

మర్రిగూడ, జూలై 10 (ఆంధ్రజ్యోతి): కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలకేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించనున్న కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. శిబిరానికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేసి కంటి అద్దాలు కూడా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో 50సంవత్సరాలు నిండిన వారు కూడా కంటి పరీక్షలు చేయించుకోవచ్చని, శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉపాధ్యాయులకు సన్మానం

మునుగోడు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మునుగోడులో గురువారం గురుపౌర్ణమిని బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ ప్రైమరీ స్కూల్‌లో ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, నాయకులు భవనం మధుసూదన్‌రెడ్డి, మాదగోని నరేందర్‌గౌడ్, కర్నాటి లింగయ్య, పందుల యాదయ్య, శేఖర్, శివరాం, రామ్, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జానయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

నల్లగొండరూరల్, జూలై 10(ఆంధ్రజ్యోతి): తాటి చెట్టు పైనుంచి జారిపడి మృతి చెందిన జానయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండ వెంకన్న, చొగాని సీతారాములు డిమాండ్ చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం వెంటనే సేఫ్టీ మోకులను అందించాలన్నారు. మృతి చెందిన జానయ్య కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని అన్నారు.

పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

చిట్యాల, జూలై 10 (ఆంధ్రజ్యోతి): కాలుష్యకారక పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. బీజేపీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కృష్ణనాయక్‌కు వినతిపత్రం ఇచ్చారు. చిట్యాల చుట్టూ ఉన్న పరిశ్రమలు వెదజల్లే పొగ, దుమ్ము ధూళితో పట్టణ ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చికిలంమెట్ల అశోక్, మాస శ్రీనివాస్, కన్నెబోయిన మహలింగం, పల్లె వెంకన్న, చంద్రారెడ్డి, గోవర్ధన్, నల్ల మల్లారెడ్డి, నరాంల లక్ష్మీనర్సింహస్వామి పాల్గొన్నారు.

బంధువు మృతికి ఎమ్మెల్యే నివాళి

నార్కట్‌పల్లి, జూలై 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని బీ.వెల్లెంలకు చెందిన సమీప బంధువు, వరుసకు సోదరుడైన కోమటిరెడ్డి కృష్ణారెడ్డి గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మృతిచెందగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, లక్ష్మి దంపతులు నివాళులర్పించారు. బీ.వెల్లెంలలోని కృష్ణారెడ్డి నివాసంలో ఉంచిన భౌతికదేహాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మాజీ ఎంపీపీ పబ్బతి రెడ్డి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, బొడిగె నర్సింహ, స్వామి, చిరుమర్తి ధర్మయ్య, నల్లబోతు సత్తయ్య ఉన్నారు.

షాదీఖానా మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్‌గా ఫరీద్

చిట్యాల, జూలై 10 (ఆంధ్రజ్యోతి): చిట్యాల షాదీఖానా మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్‌గా షేక్ ఫరీద్ నియమితులయ్యారు. సభ్యులుగా ఖాజామియా, మహ్మద్ జరీనాబేగం, బషీర్, మోహీనొద్దీన్ నియమితులయ్యారు. గురువారం నియామకపత్రాన్ని ఎమ్మెల్యే వీరేశం వారికి అందజేశారు.

ఇందిరా మహిళా శక్తి సంబరాలు

కట్టంగూరు, జూలై 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఈదులూరు, కట్టంగూరు గ్రామాల్లో గురువారం ఇందిరా మహిళా శక్తి సంబరాలను అధికారులు, మహిళా సంఘాలు ఘనంగా నిర్వహించారు. కట్టంగూరులోని హైస్కూల్‌లో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం సైదులు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అయితగోని ఝాన్సీ పొడిచేటి సులోచన, ఉమా, ధనమ్మ పాల్గొన్నారు.

సాయి నామస్మరణతో మార్మోగిన మందిరాలు


నల్లగొండ పట్టణంలోని ముషంపల్లి రోడ్డులో బాబా మందిరంలో నాయకుల పూజలు

నల్లగొండకల్చరల్, జూలై 10(ఆంధ్రజ్యోతి): సాయినాథుని భక్తి గీతాలు.. భజనలు.. నామస్మరణలు.. అభిషేకాలతో బాబా మందిరాలన్నీ మార్మోగాయి. గురుపౌర్ణమి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సాయిబాబా మందిరాల్లో వేడుకలు కన్నుల విందుగా జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాయిబాబాకు కాగడా హారతి, పంచామృతాలు, పండ్ల రసాలు, పాలతో విశేషంగా అభిషేకాలు చేశారు. అనంతరం కిరీటధారణ, మాల, పట్టు వస్త్రాల అలంకరణ అద్భుతంగా జరిగింది. పట్టణంలోని శివాజీనగర్‌లో గల షిర్డీ సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు శనగల మురళి ఆధ్వర్యంలో బాబాకు కాకడ హారతి ఇచ్చారు. మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, డీఎస్పీ శివరాంరెడ్డి, వంగాల అనిల్‌రెడ్డి, పుచ్చీధర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సభ్యులు లక్ష్మారెడ్డి, మందడి మధుసూదన్ రెడ్డి, నేలపట్ల సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు. సాయంత్రం పల్లకి సేవను నిర్వహించారు.

● వీటీ కాలనీలోని శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలోని సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో పూజారులు కాళిందిని పవన్‌శర్మ, రావిరాల పూజిత వెంకటేశ్వర్లు, నూకల జైపాల్‌రెడ్డి, నాగులపల్లి శ్యాంసుందర్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లి పట్టణంలో గురుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. బస్టాండ్ వెనుక ఉన్న శివాలయం, మాంద్ర రోడ్డులో ఉన్న సిద్ధిరామలింగేశ్వరాలయం, హనుమాన్ ఆలయంలో ఉన్న సాయిబాబా విగ్రహాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్‌శర్మ, పుట్టపాక మురళీధర్‌శర్మ, గుండేపూడి జానకి రామశర్మ ఆధ్వర్యంలో అర్చనలు, అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్, చొల్లేటి శ్రీనివాసాచారి, వెంకన్న సునీత దంపతులు పాల్గొన్నారు. మండలంలోని మాం ద్ర-శక్కిరేణి గ్రామాల మధ్య అనంతస్వర్గగిరి కొండపై పూజలు చేశారు.


నకిరేకల్‌లో బాబాకు పూజల్లో పాల్గొన్న భక్తులు

నకిరేకల్: నకిరేకల్‌లో షిర్డీసాయి సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, ట్రస్ట్ చైర్మన్ వనమా వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, కోశాధికారి ఉప్పల వెంకటరమణ, సభ్యులు తొనపునూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిట్యాలరూరల్: చిట్యాల మండలం వట్టిమర్తిలో రహదారి పక్కనున్న షిరిడీ సాయిబాబా ఆలయంలో వేడుకలను నిర్వహించారు.

కట్టంగూరు: మండలంలోని అయిటిపాముల, కట్టంగూరులో ఉన్న సాయి మణికంఠ దేవాలయాలల్లో భక్తులు గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఎల్లమ్మకు ఆషాఢమాస పూజలు

● *చీరసారెలు, ఒడి బియ్యం, బోనాల సమర్పణ*


అమ్మవారికి నిర్వహించిన పూజల్లో పాల్గొన్న మహిళలు

కనగల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయానికి గురువారం ఆషాఢ మాస భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఇష్టదైవానికి చీరసారె, ఒడిబియ్యం, బోన నైవేద్యాలను భక్తిశ్రద్ధలతో సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ సిబ్బంది చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఈవో జయరామయ్య పర్యవేక్షణలో తగు ఏర్పాట్లు చేశారు.

ఎల్లమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ.21లక్షలు

మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపును గురువారం నిర్వహించారు. 111 రోజులకు గాను రూ.21 లక్షల 62 వేల 222 ఆదాయం సమకూరిందని ఎండోమెంట్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ బి.సుమతి తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఈవో అంబటి నాగిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ జినుకుంట్ల చంద్రయ్య, సిబ్బంది ఉపేందర్‌రెడ్డి, ఆంజనేయులు, నాగరాజు, రాజయ్య ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమబోర్డు రక్షణ కోసం ఐక్య పోరాటాలు : సీఐటీయూ


సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ సలీం

నల్లగొండరూరల్, జూలై 10(ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డు రక్షణ కోసం నిర్మాణ రంగ కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అన్నారు. నల్లగొండ పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో గురువారం నిర్వహించిన తెలంగాణ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో వారు మాట్లాడారు. భవననిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు రద్దును ఉపసంహరించుకోవాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి తోడ్పడాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు. సలివోజ సైదాచారి, అద్దంకి నరసింహ పాల్గొన్నారు. అనంతరం యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారుడు కత్తుల జగన్‌కుమార్, అధ్యక్షుడు బీమనపల్లి శంకర్, ఉపాధ్యక్షుడు బుచ్చిరాములు, ప్రధానకార్యదర్శి దుప్పలపల్లి శంకర్ సభ్యులను ఎన్నుకున్నారు.

ఆయకట్టులో కన్నీళ్లు...

(5వ పేజీ తరువాయి)

641.63అడుగులుగా (3.60టీఎంసీలు) ఉంది. గత ఏడాది ఇదే సమయానికి ప్రాజెక్టు నీటిమట్టం 637.49అడుగులుగా ఉంది. వానాకాలం సీజన్‌కు ముందే ప్రాజెక్టు నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరడంతో ఆయకట్టు రైతులు వానాకాలం పంటల సాగుపై ఆశలు పెంచుకున్నారు. అయినా అధికారులు మాత్రం ప్రాజెక్టు నీటిమట్టం 642అడుగులకు చేరితేనే ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

సాగుకు సిద్ధంగా రైతులు

సూర్యాపేట, నల్లగొండ జిల్లాల సరిహద్దులోని మూసీ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల పరిధిలో 35వేల ఎకరాల ఆయకట్టు ఉంది. కుడి, ఎడమ కాల్వలపై అక్రమంగా ఏర్పాటు చేసిన భారీ విద్యుత్ మోటార్ల ద్వారా నీటిని తరలిస్తుండటంతో మరో 18వేల ఎకరాలకుపైగా నాన్‌ఆయకట్టులోని భూములు సాగవుతున్నాయి. వానాకాలం సీజన్ ప్రారంభమవడంతో ఆయకట్టు గ్రామాల రైతులు వరి సాగుకు సన్నద్ధమయ్యారు. ప్రాజెక్టులో నీటి నిల్వలు పుష్కలంగా ఉండడంతో సాగునీటి విడుదల ఖాయమన్న భావనతో బావులు, బోర్లు ఉన్న రైతులు ఇప్పటికే వరినార్ల పెంపకం చేపట్టారు. ముందస్తుగా వరినార్లు పెంచిన కొందరు రైతులు నాట్లు కూడా పూర్తి చేశారు. బావులు, బోర్ల వసతి లేని రైతులు మెట్ట దుక్కులు దున్ని మూసీ నీటి విడుదలపై అధికారులు చేసే ప్రకటన కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే నీటి విడుదలపై మూసీ అధికారులు నోరుమెదపకపోవడంతో ఆయకట్టు రైతులు ఆందోళనలో ఉన్నారు. రానున్న రెండు నెలలు వర్షాలు కురిసే వీలున్న నేపథ్యంలో వరద నీటితో ప్రాజెక్టు నిండగానే గేట్ల ద్వారా వృథాగా దిగువకు నీటిని విడుదల చేసే బదులు ముందస్తుగా ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని రైతులు అధికారులను కోరుతున్నారు.

ఆయకట్టుకు సరిపడా నీరు



ఈ ఏడాది వానాకాలం సీజన్‌లో ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ఆయకట్టు రైతులు పంటలు సాగు చేసుకోవడానికి సాగునీటిని ఈ నెలలో విడుదల చేస్తాం. ప్రాజెక్టులో సరిపడా నీటి నిల్వలు ఉండటంతో నీటి విడుదలలో ఎలాంటి ఇబ్బందులు లేవు. కాల్వల ఆధునికీకరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల సూచనల మేరకు నీటి విడుదల షెడ్యూల్‌ను త్వరలో ఖరారు చేస్తాం. ఆయకట్టుకు విడతల వారీగా సాగునీటిని విడుదల చేస్తాం.

- ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, మూసీ డీఈ

ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 34.5
కనిష్ఠం 23.0

ANDHRAJYOTHY



నల్లగొండ

5

శుక్రవారం 11 జూలై 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	541.20 (190.8366)	1,16,833	8,906
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	641.63 (3.60)	68.78	68.78
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	153.148	9,000	4,000

చికెన్ ధరలు | లైవ్ : రూ.125 | డ్రెస్ : రూ.190 | స్కిన్‌లెస్ : రూ.210

జనం.. జనం


» క్రమంగా పెరుగుతున్న అక్షరాస్యతాశాతం

» తగ్గుతున్న లింగభేదం » కనుమరుగవుతున్న ఉమ్మడి కుటుంబాలు

● నేడు ప్రపంచ జనాభా దినం

నల్లగొండ, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో గడిచిన రెండు దశాబ్దాల నుంచి జనాభా క్రమంగా పెరుగుతోంది. జనాభా నియంత్రణపై ప్రభుత్వం దృష్టి పెట్టడంతో పాటు ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుంటుంది. ఈ క్రమంలో అక్షరాస్యత పెరగడంతో చిన్న కుటుంబాలు చింతలేని కుటుంబాలనే భావన వ్యాప్తి అంతటా వ్యాప్తి చెందింది. దీంతో జనాభా వృద్ధిరేటు తగ్గింది. పదేళ్లకు ఒకసారి నిర్వహించే జనగణన ప్రకారం ఉమ్మడి జిల్లాలో అక్షర్యాసత పెరగడంతోపాటు లింగ నిష్పత్తి మధ్య భేదం తగ్గడం శుభపరిణామం.

జనాభా పెరుగుదలలో 1991 నుంచి 2001 మధ్య గణనీయ మార్పులు చోటుచేసుకున్నాయి. 1991లో 25శాతం జనాభా పెరుగుదల ఉండగా, 2001 నాటికి 13.88శాతానికి తగ్గింది. వృద్ధిరేటు సగానికి పడిపోయింది. ఇదే క్రమంలో అక్షరాస్యత 38శాతం నుంచి 57.15శాతానికి పెరిగింది. ఈ 13 ఏళ్ల కాలంలో మహిళల అక్షరాస్యతా శాతంలో కూడా పెరుగుదల కనిపించింది. మహిళల అక్షరాస్యత 24.92శాతం నుంచి 44.68శాతానికి చేరింది. 1991లో ప్రతీ 1,000మంది పురుషులకు 962మంది మహిళలు ఉండగా, 2001 నాటికి 966 మంది ఉన్నారు. 2001 నుంచి 2011 మధ్య కాలంలో జనాభా పెరుగుదల, అక్షరాస్యత, లింగ వ్యత్యాసంలో మార్పులు భారీగా లేకున్నా క్రమంగా తేడాలు కనిపించాయి. దేశంలో చివరిసారిగా 2011లో జనగణన జరిగింది. తిరిగి 2027లో జనగణనను కేంద్ర ప్రభుత్వం చేపట్టనుంది. కొవిడ్-19 మహమ్మారి కారణంగా 2021 జరగాల్సిన జనగణన వాయిదా పడింది. రానున్న జనగణనలో కులాల వారీగా వివరాలు సేకరించనున్నారు. ఇది స్వతంత్ర భారతంలో మొదటిసారి.



ఉమ్మడి జిల్లాలో జనాభా ఇలా..

జిల్లా	జనాభా	పురుషులు	మహిళలు
2001	28,52,092	14,53,905	13,98,187
2011	32,47,982	16,51,990	15,95,992

● చిన్న కుటుంబం చింతలేని కుటుంబం



జనాభా పెరుగుదలతో అనేక సమస్యలు వస్తాయి. దేశంలో కి.మీకు 1,350మంది జనాభా ఉండగా, పట్టణాల్లో 2,500 నుంచి 4వేల వరకు ఉంది. వన్ ఆర్ వన్ అనే నినాదం పాటిస్తేనే ఫలితం ఉంటుంది. పదేళ్ల కాలంలో సగటు జీవన ప్రమాణం 50 నుంచి 65ఏళ్లకు పెరిగింది. జనాభా పెరుగుదల సహజ వనరులు, పర్యావరణానికి విఘాతం. జనాభా పెరుగుదలను నియంత్రిస్తే పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. - పుట్ల శ్రీనివాస్, డీఎంహెచ్‌వో

● జనాభా పెరుగుదలతో విపరీతమైన నష్టాలు



జనాభా పెరుగుదలతో ప్రయోజనాల కంటే నష్టాలే అధికం. ప్రకృతి వనరులు సమానంగా అందకుండా పోతాయి. పర్యావరణం దెబ్బతింటుంది. విపరీతమైన కాలుష్యం పెరుగుతుంది. తక్కువ విస్తీర్ణం కలిగిన దేశాల్లో ఎక్కువ జనసాంద్రతతో నష్టాలు ఎక్కువ. వనరులు తక్కువగా ఉండి జనాభా పెరుగుతున్న మన దేశంలో జనాభా నియంత్రణ చేయాల్సిన అవసరం ఉంది.
- డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, ప్రభుత్వ అధ్యాపకులు, రామన్నపేట

● పర్యావరణానికి విఘాతం కలుగుతుంది



అధిక జనాభా ప్రపంచం ఎదుర్కొంటున్న ఒక జటిల సమస్య. జనాభాతో సహజ వనరులు క్షీణిస్తున్నాయి. 1987 నాటికి ప్రపంచ జనాభా 500కోట్లు ఉండగా, అది 823కోట్లకు చేరింది. అధిక జనాభాతో ఏర్పడే సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. గర్భాధారణ, ప్రసవ సమయంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, లింగ సమానత్వం, తల్లి ఆరోగ్యంపై పలు కార్యక్రమాలు రూపొందించాలి. - అక్కినపల్లి మీనయ్య, ఆర్థిక నిపుణులు, నల్లగొండ

● భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి



నల్లగొండ సాయిబాబా ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు 8

ప్రాజెక్టు నిండా నీళ్లు..
ఆయకట్టులో కన్నీళ్లు



నీటితో నిండుగా ఉన్న మూసీ జలాశయం

» నిండిన మూసీ ప్రాజెక్టు

» సాగునీటి విడుదలపై లేని స్పష్టత

» ఆయకట్టు రైతుల ఆందోళన

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండో పెద్ద సాగునీటి వనరుగా ఉన్న మూసీ జలాశయం వరద నీటితో నిండుగా ఉన్నా ఆయకట్టుకు సాగునీటి విడుదలపై నెలకొన్న సందిగ్ధం వీడడం లేదు. ప్రాజెక్టు నిండుకుండలా మారడంతో నీటి విడుదల ఉంటుందనే ఆశతో ఆయకట్టు రైతులు ఇప్పటికే వరి నారుపోశారు. సాగునీటి విడుదల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే వానాకాలం సీజన్ ప్రారంభమైనా నీటి విడుదల లేకపోవడంతో ఆయకట్టు గ్రామాల్లోని సాగు భూములు బీళ్లుగా దర్శనమిస్తున్నాయి.

● ఆంధ్రజ్యోతి, కేతేపల్లి

వానాకాలం సీజన్ ప్రారంభమవడంతో 15 రోజుల క్రితమే మూసీ ఆయకట్టుతోపాటు, ఆయకట్టేతర ప్రాంతాల్లో బావులు, బోర్ల కింద రైతులు వరి నార్ల పెంపకం చేపట్టారు. ఆయకట్టులో బావులు, బోర్లు లేని, కాల్వ నీటిపైనే ఆధారపడిన రైతులు మాత్రం మూసీ నీటి విడుదల కోసం ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే నాలుగేళ్లుగా మూసీ ఆయకట్టులో రెండు పంటలకు సాగుకు నీటి విడుదల చేస్తున్నారు. ఇది మూసీ కుడి, ఎడమ కాల్వల ఆధునికీరణ పనులకు అడ్డంకిగా మారింది. ఏటా కేవలం వేసవిలో నెలన్నర రోజుల పాటు మాత్రమే పనుల నిర్వహణకు వీలుంటుంది. దీంతో ఆరేళ్లుగా కాల్వ ఆధునికీరణ పనులు కొనసాగుతునే ఉన్నాయి.

వానాకాలానికి ముందే నిండుకుండలా

మూసీ జలాశం పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 645అడుగులు (4.46టీఎంసీలు) కాగా, మూడేళ్లుగా వేసవి ముగిసే నాటికే ప్రాజెక్టు జలకళను సంతరించుకుంటోంది. ఈ ఏడాది యాసంగి సీజన్‌లో పంటల సాగుకు ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వలకు ఏప్రిల్ మొదటి వారం వరకూ నీటి విడుదల కొనసాగింది. నీటి విడుదల ముగిసే నాటికి ప్రాజెక్టు నీటిమట్టం 625.30అడుగులకు పడిపోయింది. ఆ తర్వాత వేసవిలో కురిసిన అకాల వర్షాలు, హైదరాబాద్ నగరం నుంచి వృధా జలాలు నిరంతరాయంగా ప్రాజెక్టుకు చేరడంతో 625.30అడుగుల నుంచి నీటిమట్టం ఒక్కో అడుగు పెరుగుతూ వచ్చింది. దీంతో వేసవి చివరి నాటికే ప్రాజెక్టు జలకళను సంతరించుకుంది. మే నెల చివర్లో, జూన్ ఆరంభంలో ఎగువ ప్రాంతాల్లో విస్తారంగా కురిసిన వర్షాలకు వచ్చిన వరద నీటి రాకతో ప్రస్తుతం ప్రాజెక్టు నీటిమట్టం

మిగతా 8వ పేజీలో...

● మూసీ నీటిని విడుదల చేయాలి



మూసీ ప్రాజెక్టు ద్వారా గత నాలుగేళ్ళగా రెండు పంటలకు సాగు నీరు అందుతుంది. ప్రస్తుతం ప్రాజెక్టులోకి సమృద్ధిగా నీరు చేరినందున ఆయకట్టులో వానాకాలం పంటల సాగసాగుకు నీటిని విడుదల చేయాలి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని పంటల సాగుకు విడుదల చేయడం వల్ల సకాలంలో పంటకాలం పూర్తై యాసంగి సీజన్ సైతం ముందస్తుగా ముగుస్తుంది. ఎగువన భారీ వర్షాలు, వరదలు వచ్చే వరకు కాల్వలకు నీటిని విడుదల చేయకుండా ప్రాజెక్టులో నిల్వ చేసి వరదలు రాగానే గేట్లు ఎత్తి వృధాగా కిందికి వదలడం సరైందికాదు.
కోట వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్, చీకటిగూడెం

టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి



మిర్యాలగూడలో సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిర్యాలగూడ, జూలై 10 (ఆంధ్రజ్యోతి): గాంధీ జయంతి నాటికి టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో నిర్వహించిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు గ్రామాల్లో ప్రజలకు టీబీపై అవగాహన కల్పించాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండే వారిని గుర్తించి పరీక్ష చేయించాలన్నారు. మిర్యాలగూడ ప్రాంతంలో రైస్ మిల్లులు ఎక్కువగా ఉన్నందున ఇక్కడ పనిచేసే డ్రైవర్లు, హమాలీలు, గుమస్తాలందరికీ పరీక్షలు నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించాలని సబ్‌కలెక్టర్‌ను ఆదేశించారు. ఆ తరువాత వివరాలను డేటా ఎంట్రీ చేయాలన్నారు. నల్లగొండ, మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సుమారు రూ.20లక్షల విలువ చేసే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఎక్స్‌రే యంత్రాన్ని వైద్యఆరోగ్యశాఖకు ఇస్తున్నందున ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులను అభినందించారు. జిల్లా టీబీ నియంత్రణ వైద్యాధికారి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ, 2024లో జిల్లాలో 2,426 టీబీ కేసులను గుర్తించగా, అందులో 66 మంది మృతిచెందారన్నారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 1,296 మందిని గుర్తించగా 10మంది మృతిచెందారన్నారు. క్షయ వ్యాధి నివారణకు సర్వే చేసి, గుర్తించిన రోగులకు వైద్యపరీక్షలతో పాటు క్రమం తప్పకుండా చికిత్స అందిస్తున్నామన్నారు. 2023లో 36పంచాయతీలు, 2024లో 96 పంచాయతీల్లో టీబీ కేసులు నమోదు కాలేదన్నారు. 2025లో అన్ని గ్రామాలను టీబీ ముక్త్‌గా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, పౌరసరఫరాలశాఖ మేనేజర్ హరీష్, డీఎస్‌వో వెంకటేశ్వర్లు, డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్, డీసీహెచ్ఎస్ మాతృనాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో వేణుగోపాల్‌రెడ్డి, రవి, రైస్‌మిల్లర్స్ సంఘం నాయకులు కర్నాటి రమేష్, గౌరు శ్రీనివాస్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌వోల పాత్ర కీలకం

(ఆంధ్రజ్యోతి, వేములపల్లి): ఓటరు జాబితా తయారీలో బీఎల్‌వోల పాత్ర కీలకమని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం వేములపల్లి మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో వేములపల్లి, మాడ్గులపల్లి మండలాలకు చెందిన బీఎల్‌వోలకు, బూత్‌లెవల్ సూపర్‌వైజర్లకు నిర్వహించిన శిక్షణలో ఆమె మాట్లాడారు. ఆమె వెంట తహసీల్దార్ హేమలత, డీటీ ప్రవీణ్, గుడిపాటి కోటయ్య, అంబటి శ్రీను, డీటీ కోటేశ్వరి, ఆర్ఐ మహేందర్‌రెడ్డి, ఉన్నారు.

● ధర్మ చక్ర ప్రవర్తన దినోత్సవం



ధర్మచక్ర ప్రవర్తన దినోత్సవం సందర్భంగా బుద్ధవనంలో బుద్ధుడి పాదాల వద్ద అంజలిఘటిస్తున్న మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, మల్లేపల్లి లక్ష్మయ్య, బాలీవుడ్ నటుడు గగన్‌మాలిక్ 7

రైతులకు సౌర విద్యుత్ వరం

రెడ్కో మేనేజర్ పాండురంగారావు

నల్లగొండ టౌన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): రైతులకు సౌర విద్యుత్ వరం లాంటిదని పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (రెడ్కో) జిల్లా మేనేజర్ ముర్రు పాండురంగారావు అన్నారు. రైతులు, రైతు సంఘాలు, స్వయం సహాయక సంఘాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గురువారం రెడ్కో సంస్థ, నేచురల్ పవర్ ఏషియా సంస్థ సంయుక్తంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రధాన మంత్రి కిసాన్ ఉర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్ (పీఎం కుసుమ్) కింద రాష్ట్రంలో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు రెడ్కో దరఖాస్తులను ఆహ్వానించిందన్నారు. అందులో భాగంగా ఎస్‌హెచ్‌జీలు, రైతులు వ్యక్తిగతంగా లేక ఇతరులతో కలిసి వారి భూముల్లో 0.5 మెగావాట్ల నుంచి 2 మెగావాట్ల సామర్థ్యం వరకు సోలార్ ప్లాంట్లను నెలకొల్పే అవకాశం కల్పించిందన్నారు. ఈ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్‌ను యూనిట్‌కు రూ.3.33 చొప్పున విద్యుత్ సంస్థలు కొనుగోలు చేస్తాయన్నారు. తద్వారా ఏటా సగటున 15లక్షల వరకు యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఇలాంటి పథకాలను వినియోగించుకునేందుకు రైతులు ముందుకు రావాలన్నారు. సదస్సులో టీజీఎస్పీడీసీఎల్ టెక్నికల్ డీఈ కృష్ణారావు, టెక్నికల్ ఏడీ నవీద్ అహ్మద్, నేచురల్ పవర్ ఏషియా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.శ్రీకేత్, వైస్ ప్రెసిడెంట్ సీహెచ్.శ్రీనివాస్, ఎస్‌బీఐ అధికారి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలి



నల్లగొండలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీసీ మాజీ ప్రజాప్రతినిధులు

బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం

నల్లగొండ టౌన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. జూలై 15న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్‌వద్ద నిర్వహించనున్న బీసీల మహా ధర్నా పోస్టరును గురువారం పట్టణంలోని క్లాక్ టవర్ చౌరస్తాలో బీసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు గడిల కుమార్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం జేఏసీ అధ్యక్షుడు సురివి యాదయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రనీల్ చందర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం చట్టబద్ధ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బీసీ గణన నిర్వహించాలని, బీసీ మహిళలకు సైతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల్లో బీసీలకు అవకాశం ఇవ్వాలన్నారు. ఈ డిమాండ్ల సాధనకు ఈ నెల 15న ఇందిరా పార్కు వద్ద మహా ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో బీసీ మాజీ ప్రజాప్రతినిధులు కారింగు జానయ్యగౌడ్, జంగయ్య యాదవ్, దండంపల్లి సత్తయ్య, కన్నెబోయిన సతీష్ యాదవ్, కృష్ణ, సుప్ప ప్రకాష్, వల్లూరి వీరేష్, నవీన్ సాగర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతుల్లో తీవ్ర అన్యాయం

తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పదోన్నతుల్లో బీసీ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడెపాక కుమారస్వామి అన్నారు. గురువారం స్థానిక విద్యుత్‌శాఖ అతిథి గృహంలో నిర్వహించిన రాష్ట్ర విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత జూన్ 1 నుంచి విద్యుత్ ఉద్యోగులకు ఇచ్చిన పదోన్నతులను సమీక్షించాలన్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులు, 2019లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయలేన్నారు. 2009 తర్వాత నేరుగా ఎంపికైన అభ్యర్థుల సీనియారిటీని మెరిట్ ప్రాతిపదికన లెక్కించి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అడహక్ పదోన్నతులు నిబంధనలకు విరుద్ధమన్నారు. అనంతరం సంఘం ఉమ్మడి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా ఐతరాజు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా దేవులపల్లి రవికుమార్‌ను ఎన్నుకున్నారు. సమావేశంలో నాయకులు ముత్యం వెంకన్నగౌడ్, బ్రహ్మేందర్‌రావు, అశోక్‌కుమార్, మారం శ్రీనివాస్, పి.యాదగిరి, పి.శ్రీనివాస్, సిహెచ్.చంద్రుడు, గిరి, గోపీకృష్ణ, సత్యనారాయణ, ఈశ్వర్, రామచందర్, పాల్గొన్నారు.

దేవరకొండకు 20న సీఎం రేవంత్‌రెడ్డి రాక



హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్, ఏఎస్పీ మౌనిక

ఏర్పాట్లును పరిశీలించిన ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, జూలై 10(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 20న దేవరకొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సమీపంలోని మైదానంలో సీఎం హెలీప్యాడ్, సభా స్థలాన్ని ఏఎస్పీ మౌనిక, ఆర్డీవో రమణారెడ్డి, అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి దేవరకొండ నియోజకవర్గ పర్యటన ఖరారైందని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. వారి వెంట సీఐ నర్సింహులు, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు హనుమంతు వెంకటేష్‌గౌడ్, పున్న వెంకటేష్, రాంసింగ్, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలతో మహిళలకు చేయూత

డీఆర్డీవో శేఖర్‌రెడ్డి

దామరచర్ల, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో మహిళలకు చేయూత కలుగుతుందని డీఆర్‌డీఏ పీడీ వై.శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా నిర్వహించిన కళాజాతను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ రుణం పొందిన సంఘాలకు వడ్డీ రాయితీ జమ చేస్తోందన్నారు. అదేవిధంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటులో రాయితీ, మహిళా సమైక్యలకు ఆర్టీసీ అద్దె బస్సులు, పెట్రోల్ బంక్‌లు, ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం, డ్వాక్రా బజార్లు మొదలైనవి ఏర్పాటుచేయిస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా కంటి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం గుంటి దిలీప్‌కుమార్, సీసీలు శంకర్, శ్రీనివాస్, మాధవి, అనూష, కవిత, వీవోఏలు సంజీవరెడ్డి, నాగలక్ష్మీ, సీతామహాలక్ష్మీ, నాగమణి, శ్రీదేవి, శాంతమ్మ, నాగలక్ష్మీ, కళాజాత సభ్యులు బచ్చల కూరి శ్రీను, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న డీఆర్డీవో శేఖర్‌రెడ్డి

భగవద్గీత పారాయణ సభ్యులకు సన్మానం

డిండి, జూలై 10(ఆంధ్రజ్యోతి): గురుపౌర్ణమి సందర్భంగా గురువారం డిండి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో భగవద్గీత చేసే పారాయణ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ఏటీ కృష్ణ మాట్లాడుతూ అజ్ఞానం అనే అంధకారం నుంచి జ్ఞానం అనే వెలుగుమార్గంలో నడిపించేవారే గురువని తెలిపారు. కార్యక్రమంలో చిన్న ఈశ్వరయ్య పాల్గొన్నారు.

పాత బస్టాండ్ సమీపంలో బస్సులు ఆపాలి

చింతపల్లి, జూలై 10(ఆంధ్రజ్యోతి): చింతపల్లి మండలంలోని వేంకటేశ్వరనగర్ పాతబస్టాండ్ సమీపంలో ఆర్టీసీ బస్సులు నిలపాలని మాజీ ఎంపీటీసీ ఎం.మజహర్ అలీబేగ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. బస్సులు ఆపకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. ఈ విషయంపై డీఎంకు ఫోన్‌చేసి మాట్లాడటంతో త్వరలో సమస్య పరిష్కరిస్తామన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత





హాలియాలో గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, చింతపల్లి ఆలయంలో భక్తుల రద్దీ

హాలియా, జూలై10(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. గురువారం హాలియాలోని శ్రీషిరిడి సాయిమందిరంలో నిర్వహించిన గురుపౌర్ణమి వేడుకలలో పాల్గొని సాయిబాబాను దర్శించుకొని అక్కడ పూజలు నిర్వహించి అనంతరం మాట్లాడారు. హాలియాలో ఉన్న దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలుగా ఉన్నాయన్నారు. ఆలయ పాలక మండలి ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌ను పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సన్మానించారు. అంతకు ముందు ఆలయంలో తెల్లవారుజామున కాగడ హారతి, 108 కళశాలతో కలశాభిషేకం, ఉదయం పుష్పార్చన, సంస్థాన్ హారతి నిర్వహించి వచ్చిన భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం కళాకారుల విన్యాసాలతో హాలియా పురవీధుల్లో అంగరంగ వైభవంగా శోభయాత్ర కొనసాగింది. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా మిల్లర్స్ గౌరవ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి, మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, ఆలయ అధ్యక్షుడు తేలపోలు శేఖర్, కార్యదర్శి సక్రునాయక్, కోశాధికారి శివకుమార్, ధర్మకర్త సుబ్బారావు, మిట్టపల్లి వాసులు, వెంపటి శ్రీనివాస్, ఆంగోతు భగవాన్‌నాయక్, కలసాని చంద్రశేఖర్, గౌని రాజారమేష్‌యాదవ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వీరమళ్ల శ్రీనివాస్, కాకునూరి చిన నారాయణ, చీదళ్ల లింగయ్య, పూజారులు పాల్గొన్నారు.

వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

చింతపల్లి, జూలై 10(ఆంధ్రజ్యోతి): గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం చింతపల్లి మండలకేంద్రంలోని షిర్డిసాయిబాబా దేవాలయంలో భక్తులు అత్యంత వైభవంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నగర సంకీర్తన, కాగడ హారతి, యాగశాలలో మహాపూర్ణాహుతి, మధ్యాహ్న హారతి వైభవంగా జరిపారు. అనంతరం సాయిబాబాకు 54 రకాల నైవేద్యాలు ఏర్పాటుచేసి లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేకంగా పూలతో అలంకరించిన రథోత్సవంలో సాయినాథుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని ఆలయం నుంచి చింతపల్లి క్రాస్‌రోడ్ వరకు శోభాయాత్ర నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదంతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో చండీ ఉపాసకులు కొడకండ్ల శ్రీరామ్‌చరణ్‌శర్మ, శివకిరణ్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య, ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి పూరె కృష్ణయ్య, గోశాల ఇన్‌చార్జి కుంభం పుల్లారెడ్డి, తడకమళ్ల శ్రీనివాస్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ

అందరి బాధ్యత

● బంగారు మైసమ్మ ఆలయ ఈవో కొండారెడ్డి

దామరచర్ల, జూలై 10(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని బంగారు మైసమ్మతల్లి ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కల్లేపల్లి బంగారు మైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఆలయ పూజారులు సిబ్బందితో కలిసి ఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి మీద మానవాళికి, జీవరాశులకు మొక్కలు రక్షణ కల్పిస్తాయని, నాటిన ప్రతీ మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దస్రునాయక్, పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, పూజారులు దీరావత్ వెంకటేశ్వర్లునాయక్, రామ్మోహన్‌నాయక్, రాగ్యానాయక్, సీతారాం, కొండానాయక్, బహదూర్‌నాయక్, సైదానాయక్, రామారావు, జయరాంనాయక్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నాలుగు నెలల వేతనాలు చెల్లించాలి



ఎంపీడీవో వెంకన్నకు వినతిపత్రం అందజేస్తున్న ఎన్‌ఆర్‌ఈజీఎస్ క్షేత్రసహాయకులు

డిండి, జూలై 10(ఆంధ్రజ్యోతి): గత నాలుగు నెలల వేతనాలు చెల్లించాలని ఎన్‌ఆర్‌ఈజీఎస్ క్షేత్రసహాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేసే వీరు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం సమీక్ష సమావేశాన్ని బహిష్కరించారు. ఈ సందర్భంగా క్షేత్ర సహాయకుల మండల అధ్యక్షుడు నల్లవెల్లి సీతరాంరెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా చాలి, చాలని వేతనాలతో ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో పనిచేస్తున్న క్షేత్ర సహాయకుల కుటుంబాలు దుర్భరంగా మారాయని చెప్పారు. నాలుగు నెలలుగా వేతనాల చెల్లింపులు జరగకపోవడంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందన్నారు. రాష్ట్రస్థాయిలో తమ సమస్యను పలుమార్లు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారంకాలేదన్నారు. ఈమేరకు ఎంపీడీవో వెంకన్నకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏపీవో జయరాజు, ఎన్.ఆంజనేయులు, రెబాక, టి.ఆంజనేయులు, లక్ష్మీ, సరిత, వెంకటయ్య, సైదులు, గోపాల్, డాక్య తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవోను నియమించాలి : ఎస్ఎఫ్ఐ

దేవరకొండ, జూలై 10(ఆంధ్రజ్యోతి): చందంపేట ఎంఈవోగా సీనియర్ ప్రధానోపాధ్యాయులను నియమించాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బొడిగె వెంకటేష్ కోరారు. గురువారం దేవరకొండలో జరిగిన ఎస్ఎఫ్ఐ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 30న ఎంఈవో చందర్‌నాయక్ పదవి విరమణ పొందారని అన్నారు. నూతనంగా ఎంఈవోగా సీనియర్ ప్రధానోపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించాలన్నారు. ఉపాధ్యాయులు విధులకు సక్రమంగా హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ విద్యార్థులపక్షాన పోరాడుతుందన్నారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పొట్ట రాకేష్, చరణ్, రాము, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు విడుదల చేయాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

తిరుమలగిరి(సాగర్), జూలై 10(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే చెల్లించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ నియోజకవర్గ అధ్యక్షుడు నల్లబెల్లి జగదీష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించి విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపిస్తుందన్నారు. మధ్యాహ్న భోజన బిల్లులను ఇప్పటివరకు చెల్లించకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బిల్లులు చెల్లించి మధ్యాహ్న భోజనం మెనూ పెంచి విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్నారు. అనంతరం పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని ఎంఈవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో కొప్పర మహేష్, వల్లపు బ్రహ్మం తదితరులు ఉన్నారు.

మెస్ చార్జీలను విడుదల చేయాలి

హాలియా, జూలై10(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న మెస్ కాస్మొటిక్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కోరె రమేష్ డిమాండ్ చేశారు. గురువారం హాలియాలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ నియోజకవర్గ కమిటీ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఇంత వరకు సంక్షేమ హాస్టల్లో ఉండే విద్యార్థులకు దుప్పట్లు అందించలేదన్నారు. సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు మెస్, కాస్మొటిక్ చార్జీలు విడుదల కాక సంక్షేమ వార్డెన్‌లు అప్పులు తెచ్చి పెట్టాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు బురిగపాక వర్షిత్, నాగరాజు, కార్తీక్, గోపి, మధుప్రియ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ విద్యాలయం తనిఖీ

కొండమల్లేపల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొల్‌ముంతలపహాడ్ గ్రామపంచాయతీ పరిధిలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, కళాశాలను జిల్లా విద్యాధికారి భిక్షపతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని, హాస్టల్ వసతిని, స్టాక్ రూమ్‌లు, వంట గదిని పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి వసతుల గురించి తెలుసుకున్నారు. ఇటీవల ప్రారంభించిన ఈ నూతన భవనం ఎలా ఉంది? అనే విషయాలను, అక్కడ ఉన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ కత్తుల సరళకు పలు సూచనలు చేశారు. ఆయనవెంట ఎంఈవో నాగేశ్వర్‌రావునాయక్ తదితరులున్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, జూలై 10(ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం దేవరకొండ మండలం తాటికోలులో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపనచేసి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్‌కార్డు కూడా మంజూరు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. మొదటి విడతగా దేవరకొండ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు రాలేదని ఆందోళన చెందవద్దని, పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవరకొండ ఎంపీడీవో డానియేల్, మాజీ సర్పంచ్ జూలూరి ధనలక్ష్మీ బాలనారాయణగౌడ్, మారేపాకల సురేష్‌గౌడ్, లోకసాని శ్రీధర్‌రెడ్డి, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలి

కొండమల్లేపల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి ఏర్పాటు చేసిన మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మొక్కలను నాటి మాట్లాడారు. ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తుందని, రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చునన్నారు. మారుతున్న పరిస్థితులకనుగుణంగా రైతులు వాణిజ్య పంటలను సాగు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి, ఎంపప సిరాజ్‌ఖాన్, ఉట్కూరి వేమన్‌రెడ్డి, మారం రవీందర్‌రెడ్డి, కొట్ల జగదీష్, బూడిద మల్లేస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవనం పరిశీలన



అధికారులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మాడ్గులపల్లి, జూలై 10(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ గురువారం పరిశీలించారు. రూ.30లక్షలతో నిర్మించిన భవనంతోపాటు మండల కేంద్రంలో ఏర్పాటు చేసే ప్రభుత్వ భవనాల నిర్మాణాల కోసం భూములను పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం నూతనంగా ఏర్పడిన మండల కేంద్రాల్లో ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించేందుకు సిద్ధంగా ఉందని, అందులో భాగంగానే ఈ నెల 12న మండల కేంద్రంలో గ్రామపంచాయతీ భవనంతోపాటు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమం చేపడుతున్నామని, కార్యక్రమానికి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితోపాటు పొన్నం ప్రభాకర్, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో తిరుమల స్వామి, తహసీల్దార్ సురేష్, పంచాయతీ సెక్రటరీ ఖాసీం తదితరులు ఉన్నారు.

నైపుణ్యం ఉంటే వైకల్యం అడ్డురాదు

మిర్యాలగూడ టౌన్, జూలై 10(ఆంధ్రజ్యోతి): నైపుణ్యముంటే వైకల్యం అడ్డురాదని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్ అన్నారు. బధిరుల కళాశాలలో ష్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు పేరొందిన సంస్థలన్నీ బధిరులకు ప్రత్యేక కోటా అమలు చేస్తున్నాయన్నారు. ష్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థ ప్రతినిధి పీ.నాగభూషణం మాట్లాడుతూ ప్రత్యేకావసరాలు గల విద్యార్థులకు ప్రత్యేక కళాశాల నిర్వహించడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో సమన్వయకర్త డాక్టర్ నల్లగంటి రామకృష్ణ, కట్ల వెంకటేశ్వర్లు, గొల్ల స్వామి, మధుకర్, బంటు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

● పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

మిర్యాలగూడ, జూలై 10(ఆంధ్రజ్యోతి): సీపీఐ జిల్లా 23వ మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జిల్లా మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉద్యమాలు నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా సీపీఐ శతజయంతి ఉత్సవాలను జరుపుకుంటోందన్నారు. స్వాతంత్ర్యానంతరం భూసంస్కరణల అమలు కోసం భారత కమ్యూనిస్టు పార్టీ దేశవ్యాప్త ఉద్యమాలు నిర్వహించిందన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం వీరోచితంగా సాగిన తెలంగాణ పోరాటంలో 4500 మంది అమరులైనారన్నారు. కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, కార్మిక, రైతు చట్టాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలన్నీ నెరవేర్చాలన్నారు. ఈ నెల 15న దేవరకొండలో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎండీ సయీద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కనకయ్య, మహిళా సమాఖ్య నాయకురాలు ఎర్రబోతు పద్మ, వల్లంపట్ల వెంకన్న, గూగుల్ యాదగిరి, బంటు రాజేశ్వరి, మట్టయ్య, సులోచన, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిలీ వైద్యుడి అరెస్టు

చింతపల్లి, జూలై 10(ఆంధ్రజ్యోతి): నకిలీ పత్రాలు తయారు చేసుకొని వైద్యం నిర్వహిస్తున్న డాక్టర్‌ను గురువారం చింతపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చింతపల్లి ఎస్ఐ రాంమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. చింతపల్లి మండలంలోని గొడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్(మాల్) పద్మావతి ఆస్పత్రిలో గూస రమేష్‌కుమార్ కొంతకాలంగా వైద్య వృతి నిర్వహిస్తున్నాడు. కాగా ఇతను ఎంబీబీఎస్ పూర్తి చేయకుండా నకిలీ పత్రాలు తయారు చేసుకొని వైద్యం నిర్వహిస్తూ మోసం చేస్తున్నాడు. ఈ విషయంపై తెలంగాణ మెడికల్ బోర్డు కౌన్సిల్ సభ్యులు ఆస్పత్రిలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పని చేస్తున్న వైద్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎంబీబీఎస్ పూర్తి చేయకుండా ఆర్ఎంపీ పూర్తిచేసి ఇలాంటి మోసపూరితమైన వైద్యం చేయడం సరికాదని రమేష్‌కు సూచించారు. మెడికల్ కౌన్సిల్ సభ్యులు ఇచ్చిన ఆదేశాల మేరకు చింతపల్లి పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. గురువారం వెంకటేశ్వరనగర్(మాల్) లోని పద్మావతి ఆస్పత్రిలో దాడులు నిర్వహించారు. ఎంబీబీఎస్ పత్రాలు లేకుండా నకిలీ సర్టిఫికెట్లతో వైద్యం నిర్వహిస్తూ ప్రజలను మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. రమేష్‌కుమార్‌పై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అందరి సహకారంతోనే పరిశుభ్రత



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ శ్రీనివాస్

మిర్యాలగూడ టౌన్, జూలై 10(ఆంధ్రజ్యోతి): పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలందరి సహకారం అవసరమని మునిసిపల్ కమిషనర్ గణవేణి శ్రీనివాస్ అన్నారు. 100 రోజులు కార్యాచరణలో భాగంగా గురువారం పలు వార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్ల నుంచి వెలువడే వ్యర్థాలను పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని, ఖాళీ ప్లాట్లు, వాకిళ్ల ముందు చెత్త వేయరాదన్నారు. వార్డుల వారీగా సమస్యలు స్వీకరిస్తున్నామని, వార్డు ఆఫీసర్ల ద్వారా వెనువెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు వెంకటరమణ, శ్వేత, వెంకన్న, షెహబాజ్, చరణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆయకట్టులో కన్నీళ్లు

(5వ పేజీ తరువాయి)

641.63అడుగులుగా (3.60టీఎంసీలు) ఉంది. గత ఏడాది ఇదే సమయానికి ప్రాజెక్టు నీటిమట్టం 637.49అడుగులుగా ఉంది. వానాకాలం సీజన్‌కు ముందే ప్రాజెక్టు నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరడంతో ఆయకట్టు రైతులు వానాకాలం పంటల సాగుపై ఆశలు పెంచుకున్నారు. అయినా అధికారులు మాత్రం ప్రాజెక్టు నీటిమట్టం 642అడుగులకు చేరితేనే ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

సాగుకు సిద్ధంగా రైతులు

సూర్యాపేట, నల్లగొండ జిల్లాల సరిహద్దులోని మూసీ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల పరిధిలో 35వేల ఎకరాల ఆయకట్టు ఉంది. కుడి, ఎడమ కాల్వలపై అక్రమంగా ఏర్పాటు చేసిన భారీ విద్యుత్ మోటార్ల ద్వారా నీటిని తరలిస్తుండటంతో మరో 18వేల ఎకరాలకుపైగా నాన్‌ఆయకట్టులోని భూములు సాగవుతున్నాయి. వానాకాలం సీజన్ ప్రారంభమవడంతో ఆయకట్టు గ్రామాల రైతులు వరి సాగుకు సన్నద్ధమయ్యారు. ప్రాజెక్టులో నీటి నిల్వలు పుష్కలంగా ఉండడంతో సాగునీటి విడుదల ఖాయమన్న భావనతో బావులు, బోర్లు ఉన్న రైతులు ఇప్పటికే వరినార్ల పెంపకం చేపట్టారు. ముందస్తుగా వరినార్లు పెంచిన కొందరు రైతులు నాట్లు కూడా పూర్తి చేశారు. బావులు, బోర్ల వసతి లేని రైతులు మెట్ట దుక్కులు దున్ని మూసీ నీటి విడుదలపై అధికారులు చేసే ప్రకటన కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే నీటి విడుదలపై మూసీ అధికారులు నోరుమెదపకపోవడంతో ఆయకట్టు రైతులు ఆందోళనలో ఉన్నారు. రానున్న రెండు నెలలు వర్షాలు కురిసే వీలున్న నేపథ్యంలో వరద నీటితో ప్రాజెక్టు నిండగానే గేట్ల ద్వారా వృథాగా దిగువకు నీటిని విడుదల చేసే బదులు ముందస్తుగా ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని రైతులు అధికారులను కోరుతున్నారు.

ఆయకట్టుకు సరిపడా నీరు

ఈ ఏడాది వానాకాలం సీజన్‌లో ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ఆయకట్టు రైతులు పంటలు సాగు చేసుకోవడానికి సాగునీటిని ఈ నెలలో విడుదల చేస్తాం. ప్రాజెక్టులో సరిపడా నీటి నిల్వలు ఉండడంతో నీటి విడుదలలో ఎలాంటి ఇబ్బందులు లేవు. కాల్వల ఆధునికీకరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల సూచనల మేరకు నీటి విడుదల షెడ్యూల్‌ను త్వరలో ఖరారు చేస్తాం. ఆయకట్టుకు విడతల వారీగా సాగునీటిని విడుదలచేస్తాం.

ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, మూసీ డీఈ

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ధ్యేయం



దామరచర్లలో సభ్యత్వ నమోదు చేస్తున్న సంఘం సభ్యులు

వేములపల్లి, జూలై 10(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతోపాటు ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ధ్యేయంగా పీఆర్‌టీయూ నిరంతరం కృషి చేస్తుందని పీఆర్‌టీయూ సంఘం పత్రిక ఉప సంపాదకులు కాలం నారాయణరెడ్డి అన్నారు. గురువారం వేములపల్లి ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆదర్శ పాఠశాల, కేజీబీవీ పాఠశాలలోని సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి సహకారంతో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర బాధ్యులు చాడ శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, శంకరయ్య, కృష్ణయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర, జూలై 10(ఆంధ్రజ్యోతి): త్వరలోనే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించేందుకు పీఆర్‌టీయూ కృషి చేస్తుందని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పులిచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించి మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాలు విడుదల చేసేందుకు, హెల్త్‌కార్డులు అందేలా కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇరుమాది పాపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, వడ్డపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకట్రామ్‌నాయక్, నామిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కె.సుదర్శన్, లక్ష్మీప్రభ, కళా రామ్మూర్తి పాల్గొన్నారు.

దామరచర్ల, జూలై 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా పాఠశాలల్లో టీఎస్‌పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పీఆర్‌టీయూ సంఘం పత్రిక ఉపసంపాదకుడు కాళం నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార సాధనలో టీఎస్‌పీఆర్‌టీయూ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. పీఆర్‌సీ సాధన, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల వేతనాల జాప్యం, హెల్త్‌కార్డుల సమస్య పరిష్కారం కోసం టీఎస్‌పీఆర్‌టీయూ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు అశోక్, సైదిరెడ్డి, రాంరెడ్డి, ప్రసాద్, శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.

వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయొద్దు



డీఎస్‌డీవోకు వినతిపత్రం అందజేస్తున్న క్రీడాకారులు

మిర్యాలగూడ టౌన్, జూలై 10(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎన్నెస్పీ క్రీడా మైదానంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయొద్దని కోరుతూ జిల్లా క్రీడాభివృద్ధి శాఖ అధికారి అక్బర్ అలీకి క్రీడాకారులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైదానంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని, కలెక్టర్ మైదానంలో పర్యటించి పురపాలకులకు తగిన సూచనలు చేశారన్నారు. వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తే ఆటలాడేందుకు ఇబ్బంది కలుగుతుందని, మైదానాన్ని క్రీడల సాధన కోసం అభివృద్ధి చేయాలని డీఎస్‌డీవోను కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్ఎస్వీ శ్రీను, మహ్మద్ లతీఫ్, రవి, హాజి, సైదులు, వెంకన్న, ఇర్ఫాన్, రవీందర్, శ్రీధర్, మురళి తదితరులు పాల్గొన్నారు.